


www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.

**సంప్రదించాల్సి నెంబర్**

**9550100197,9490111460**

సంపుటి: 1 సంచిక: 278 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | శుక్రు వారం 09-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



2వ పేజీలో...

సౌదీ విదేశాంగ మంత్రి

## భారత్ రాక

**విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీ**

న్యూఢిల్లీ,మే8 : భారత్–పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీలో దిగారు. దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చీ రావడంతోనే మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు– తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది.



ఆపరేషన్.. సిందూర్ 2

పాక్ ఆర్మీ కేంద్రాలపై..

# డ్రోన్ లతో భారత్ దాడి

2వ పేజీలో...

న్యూ ఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ వన్ ముగిసి 24 గంటలు గడవక ముందే సిందూర్ 2 ఆపరేషన్ కు తెరలేపింది భారత్.. మొదటి ఆపరేషన్ లో ఉగ్రస్థావరాలు ధ్వంసంగా ముందుకు ఆర్మీ ఈసారి తమ టార్గెట్ లను పాక్ లోని ఆర్మీ క్యాంప్ లపై పెట్టింది.. భారత్ లోని 15 నగరాల్లో దాడులకు పాక్ యత్నించింది.. గత అర్ధరాత్రి నుంచి భారత్ పైకి మిసైల్స్‌ను ప్రయోగించింది. అయితే .. భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసిన ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ వాటిని సమర్థంగా అడ్డుకుంది. మధ్యలోనే వాటన్నింటిని కూల్చి వేసింది. వాటి శిధిలాలు కొన్ని పాకిస్తాన్‌లో పడగా మరికొన్ని భారత్ సరిహద్దులలో పడ్డాయి. చైనాకు చెందిన బీవీఆర్ మిసైల్స్‌తో జమ్మూ, శ్రీనగర్, అమృత్సర్, పఠాన్ కోట్, బఠిండా, లుథియానా, జలంధర్, చండీగఢ్, అవంతిపుర, భుజ్, ఫలోడి పాటు పలు నగరాలపై దాడులకు పాక్ యత్నించిందని ఆర్మీ వెల్లడించింది. అయితే.. వాటన్నింటికి కూల్చివేశామని తెలిపింది. దీనికి ప్రతిగానే త్రివిధ దళాలు సిందూర్ 2కి రంగంలోకి దిగాయి..

**గగనతల రక్షణ వ్యవస్థ పూర్తిగా ధ్వంసం..**




మద్యం స్కామ్ కేసులో నిందితులకు

# షాక్

**ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం**

న్యూఢిల్లీ,మే8 : ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది.

2వ పేజీలో...



ప్రధాని మోడీ..

## ఓ అనికేత్

**పవన్ ట్వీట్**

అమరావతి,మే8 : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'అనికేత్' – ఒక పేరు, ఒక సంకల్పం.

తన సన్యాసి జీవితంలో, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీనియస్ అని సంబోధించారు.



హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన

## రేవంత్ రెడ్డి..

2వ పేజీలో...



ఆపరేషన్ సిందూర్

## అద్భుతం

2వ పేజీలో...

**ఆర్మీకి మంత్రి ఉత్తమ్ అభినందనలు**

సూర్యాపేట,మే8 : జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రమూకలు దాడులకు భారీత్ ప్రతీకారం తీర్చుకోవడాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్థించారు. మాజీ సైనికుడిగా భారత్ సైన్యానికి మంత్రి ఉత్తమ్ శుభాకాంక్షలు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రస్థావరాలపై ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఆపరేషన్ సిందూర్‌పై ప్రతిఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో భారత బలగాలపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సిందూర్‌పై స్పందించారు.



దామోదర రాజనర్సింహ కు పరిస్థితి

## అర్థమైందా?

2వ పేజీలో...

హైదరాబాద్, మే 8,: తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దామోదర రాజనర్సింహ, పార్టీలో జరుగుతున్న అంతర్గత సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఐక్యత లోపం, నాయకుల మధ్య విభేదా లు, బహిరంగ వివాదాలు పార్టీ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో, ఆయన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి.దామోదర రాజనర్సింహ ఆందోళనకు ప్రధాన కారణం, నారాయణఖేడ్‌లో ఇటీవల జరిగిన సంఘటన. కాంగ్రెస్ నాయకులు బహిరంగ వేదికపై ఘర్షణకు దిగడం, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి సమక్షంలోనూ వివాదాలు చోటు చేసుకోవడం ఆయనను తీవ్రంగా కలవ రపెట్టింది. ఈ ఘటన పార్టీలో నాయకుల మధ్య సమన్వయ లోపాన్ని స్పష్టంగా తెలియజేసిందని ఆయన పేర్కొన్నారు. 'పార్టీ నాయకులు బహిరంగంగా కొట్టుకోవడం ఏమిటి? ఇలాంటి చర్యలు పార్టీని ఎలా కాపాడతాయి?' అని ఆయన ప్రశ్నించారు.నారాయణఖేడ్ ఘటనతో పాటు, సోషల్ మీడి యాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయ కులపై వస్తున్న విమర్శలు కూడా దామోదర ఆవేదనకు కారణమని తెలుస్తోంది. కొందరు నాయకులు,



బలూచీలో వరుస

## దాడులు

**ఐఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం**

ఇస్లామాబాద్,మే8 : బీఎల్‌ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చివేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్‌ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై

2వ పేజీలో...

జననినాదం

# త్రివిధ దళాలకు మద్దతుగా న్యాయవాదుల సంఘీభావ ర్యాలీ






రాజన్న సిరిసిల్ల, : ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదులు హర్షాతిరేఖంతో జిల్లా కోర్టు ప్రాంగణం నుండి గాంధీ చౌక్ వరకు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మొన్న జరిగినటువంటి పహల్గం దాడిలో మన భారత ప్రజలు మరణించినందుకు ప్రపంచ దేశాలన్నీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయని, ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం తరపున మన భారత ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్ త్రివిధ దళాలకు పూర్తి మద్దతుగా ఉంటామని, ఎప్పుడు గానీ పాకిస్తాన్ దేశాన్ని ఉపేక్షించవద్దని మరొకసారి రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం తరపున భారత ఆర్మీ నేవీ, ఎయిర్ ఫోర్స్ లకు అభినందనలు తెలుపుతూ మేము ఎప్పుడు ఎల్లవేళలా మీకు మద్దతుగా నిలబడతామని తెలిపారు. జిల్లా లీగల్ సెల్ అద్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు: తెలంగాణ రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 58వ పుట్టినరోజును పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా లీగల్ సెల్ అద్వర్యంలో గురువారం రోజు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో ముందుండి కోట్లాడి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. అలాగే వారు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అదే విధంగా వారి మద్దతును న్యాయవాదుల పై ఉంచాలని వారు కూడా న్యాయవాది గా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపెల్లి శ్రీనివాసరావు, లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కె.వెంకట్రెడ్డి, కె.ధర్మేందర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్... కంటిన్యూ....




న్యూఢిల్లీ, మే 8, : ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పాకిస్తాన్‌కు భారతదేశం ఇచ్చిన సందేశం కేవలం ప్రారంభం మాత్రమే. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్, పీఓకేలో ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా భారత సైన్యం ప్రదర్శించిన ఆపరేషన్ సింధూార్ విజయవంతమైంది. ఈ దాడిలో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడితో పాకిస్తాన్‌గ్భ్రాంతికి గురైంది. అయితే, మిషన్ ఆపరేషన్ సిందూార్ ఇంకా కొనసాగుతోందని భారత సైన్యం తెలిపింది. దీని వల్ల పాకిస్తాన్ పై పొంచి ఉన్న ప్రమాదం ఇంకా తప్పలేదని స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆపరేషన్ సింధూర్ 2.0 లో ఏదైనా జరగవచ్చు. ఉగ్రవాదాన్ని ఆశ్రయించే వారికి ఎలాంటి ఉపశమనం లేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భయాందోళనలు నెలకొన్నాయి. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. అయితే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఇప్పటికీ మౌనంగా ఉన్నారు. భారతదేశం ఈ చర్య ద్వారా, పాకిస్తాన్ రాజకీయ, సైనిక నాయకత్వంపై ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తుంది. భారతదేశం ఇప్పుడు కేవలం రక్షణ విధానంపైనే కాకుండా దాడి వ్యూహంపై కూడా పనిచేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. పహల్గామ్‌కు ప్రతిస్పందనగా మొదట ఉరి, తరువాత పుల్వామా, తరువాత బాలకోట్, ఇప్పుడు ఆపరేషన్ సింధూర్. ఇదంతా భారతదేశం మారిన సైనిక ఆలోచనను ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు పాకిస్తాన్ అర్థం చేసుకోవాలి, ఉగ్రవాద కర్మాగారం తన నేల నుండి పనిచేయలేమని, దానిని పనిచేయడానికి అనుమతిస్తే ఫలితం కేవలం ఖండించడం మాత్రమే కాదు, బలమైన సైనిక ప్రతిస్పందన కూడా అవుతుంది. ఈసారి పాకిస్తాన్‌ను ఒంటరి చేసే వరకు అంగీకరించబోమని భారతదేశం పూర్తి మూడ్‌లో ఉంది. అదే సమయంలో, బలూచ్‌లు పాకిస్తాన్ ప్రభుత్వంతో ఏమాత్రం సంతోషంగా లేరు. ఇది మాత్రమే కాదు, అక్కడి స్థానిక పోలీసులు కూడా ప్రభుత్వం, సైన్యం చర్యల పట్ల అసంతృప్తిగా ఉన్నారు. అటువంటి పరిస్థితిలో, పాకిస్తాన్ భూభాగాన్ని రెండు భాగాలుగా విభజించడానికి భారతదేశానికి ఇది ఒక సువర్ణావకాశం. ఏదైనా దేశం భారతదేశం వైపు కళ్ళు ఎత్తడానికి ధైర్యం చేస్తే, భారత సైన్యంలోని ప్రతి సైనికుడు మహాకాళుడి ఉగ్ర రూపాన్ని స్వీకరించడం ద్వారా దాని స్వంత భాషలో దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడనే బలమైన సందేశాన్ని ఇది ప్రపంచానికి పంపుతుంది. బలూచిస్తాన్ పాకిస్తాన్‌కు చాలారోజులుగా కొరకరాని కొయ్యగా మారింది. దానిని ప్రపంచ దృష్టి నుండి దాచిపెడుతుంది. అయితే, ఆపరేషన్ సింధూర్ 2.0 లో, పాకిస్తాన్‌ను ఒకదానికొకటి వేరు చేయడం ద్వారా ఈ బాధాకరమైన అంశాన్ని పరిష్కరించడానికి భారతదేశం సిద్ధంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆపరేషన్ సిందూార్ 2.0 లో 1971 యుద్ధం మాదిరిగానే బలూచిస్తాన్‌ను వేరు చేయడానికి భారతదేశం ప్రణాళిక వేయవచ్చు. దీని వలన ప్రపంచం మొత్తం భారతదేశం శక్తిని గుర్తిస్తుంది. పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్న చైనా, టర్కీ వంటి దేశాలు కూడా పూర్తిగా మౌనంగా ఉండిపోయాయి. కాబట్టి పాకిస్థాన్ ప్రజలకు ఈ విషయాన్ని గ్రహించడం చాలా ముఖ్యం.

## బలూచీలో వరుస దాడులు

మొదటిపేజీ తరువాయి...

బీఎల్ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్ష్యంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్రదాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడింది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్ల సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

## ఉగ్రవాదులతో పాకిస్తాన్ ఆర్మీ...

### ఇంత కంటే ఏం కావాలంటున్న భారత్

న్యూఢిల్లీ, మే 8,: పంచ దేశాల్లారా ఇదిగో సాక్ష్యం.. పాకిస్తాన్‌లో సైన్యానికి, టెర్రరిస్టులకు మధ్య ఎలాంటి తేడా లేదనడానికి ఇదో ప్రత్యక్ష నిదర్శనం. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు బహిరంగంగా టెర్రరిస్టుల అంత్యక్రియల్లో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ దృశ్యం పాకిస్తాన్ నిజ స్వరూపాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ అసలు ముఖం మరోసారి బయటపడింది. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన యూనిఫామ్ ధరించిన అధికారులు, టెర్రరిస్టుల అంతిమ యాత్రలో గౌరవంగా నిలబడి ఉండడం, వారి అంత్యక్రియల కార్యక్రమా లలో పాల్గొనడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సాధారణ సైనికులు పాల్గొనడం కాదు, ఉన్నత స్థాయి అధికారులు కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేస్తూ వారి మృతికి సంతాపం తెలుపుతున్నట్లు కనిపిస్తోంది. టెర్రరిస్టులకు పాకిస్తాన్ ఆర్మీ బహిరంగంగా మద్దతు తెలుపుతున్న ఈ దృశ్యం, అంతర్జాతీయ సమాజానికి ఒక హెచ్చరిక లాంటిది. ఉగ్రవాదంపై పోరాడుతున్నామని ప్రపంచానికి చెబుతున్న పాకిస్తాన్, వాస్తవానికి ఉగ్రవాదులను ప్రోత్సహిస్తోందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఇలాంటి ఘటనలు ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా పాకిస్తాన్ ఆర్మీ టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు, వారికి ట్రైనింగ్ ఇస్తున్నట్లు అనేక నివేదికలు వెలువడ్డాయి. అంతర్జాతీయ వేదికలపై ఉగ్రవాదంపై పోరాటం గురించి మాట్లాడే పాకిస్తాన్, తెర వెనుక ఉగ్రవాదులకు అన్ని విధాలా సహాయం చేస్తూ వస్తోంది. ఈ వీడియోతో ఆ వాదనలకు మరింత బలం చేకూరినట్లయింది. భారత్ ఎప్పటినుంచో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపిస్తోంది. సరిహద్దుల్లో చొరబాట్లు, దాడులు చేయిస్తుంది పాకిస్తాన్ ఆర్మీ శిక్షణ పొందిన టెర్రరిస్టులే అని అనేక సార్లు ప్రూఫ్ లతో సహా తెలిపింది. ఇప్పుడు ఈ వీడియో భారత వాదనలకు మరింత బలం చేకూరుస్తోంది. పాకిస్తాన్ ఆర్మీ, టెర్రరిస్టులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ వీడియో కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది.

## సౌదీ విదేశాంగ మంత్రి భారత్ రాక

మొదటిపేజీ తరువాయి...

ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించానని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్–పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్–పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాల యాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటు-వంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.

# మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

మొదటిపేజీ తరువాయి...



ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్ట్ ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. కానీ మధ్యంతర రక్షణ కల్పించేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. అప్పటి వరకు మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. మధ్యంతర బెయిల్‌పై మళ్లీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత 13వ తేదీన సుప్రీం కోర్టు విచారణ జరిపి మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# దామోదర రాజనర్సింహ కు పరిస్థితి అర్థమైందా?

మొదటిపేజీ తరువాయి...

కార్యకర్తలు సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ నాయకత్వంపై తమ అసంతృప్తిని వెల్లడిస్తున్నారు. ఇటువంటి చర్యలు పార్టీ ఇమేజ్‌ను దెబ్బతీస్తాయని, శత్రు పక్షాలకు ఆయుధం అందిస్తాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలం దాని స్వేచ్ఛాయుత వాతావరణమని, అదే సమయంలో అది బలహీనతగా కూడా మారుతుందని దామోదర రాజనర్సింహ సూచించారు. 'పార్టీలో అభిప్రాయ బేదాలు సహజం. ఒక నాయకుడికి మరో నాయకుడితో విభేదాలు ఉండవచ్చు. కానీ, బహిరంగంగా వివాదాలు సృష్టించడం పార్టీకి నష్టం కలిగిస్తుంది,' అని ఆయన అన్నారు. పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు బలమైన నాయకత్వం అవసరమని, నాయకులంతా ఒకే అజెండాతో ముందుకు సాగాలని ఆయన సూచించారుదివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డిని ఉదాహరణగా చూపుతూ, దామోదర రాజనర్సింహ నాయకులకు ఐక్యత పాఠం చెప్పారు. 'వైఎస్సార్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారు. అయినా, పార్టీని ఒక తాటిపై నడిపించి, అధికారంలోకి తెచ్చారు. ఆయన స్ఫూర్తిని నీతి నాయకులు అనుసరించాలి,' అని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఈ రోజు అధికారంలో ఉండటం వెనుక ఎందరో నాయకులు, కార్యకర్తల త్యాగాలు ఉన్నాయని, ఆ శ్రమను గౌరవించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య విభేదాలు, వర్గాలు సహజమేనని, అయితే అవి పార్టీ నాశనానికి దారితీయకూడదని దామోదర హెచ్చరించారు. 'పార్టీలో ఎంతో మంది కీలక నాయకులు ఉన్నారు. రాజకీయ విభేదాలు తప్పవు. కానీ, అందరూ ఐక్యంగా ఉంటూ, పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడంపై దష్టి పెట్టాలి,' అని ఆయన సూచించారు. సంగారెడ్డిలో జరిగిన కాంగ్రెస్ జిల్లా నాయకుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు, ఇక్కడ ఆయన కార్యకర్తలను ఉద్దేశించి, వారి కషే నాయకుల విజయానికి కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలోకి వచ్చినప్పటికీ, అంతర్గత సవాళ్లు ఆ పార్టీని వెంటాడుతున్నాయి. నాయకుల మధ్య వర్గాలు, అసంతప్తులు, సమన్వయ లోపం వంటి సమస్యలు పార్టీ బలాన్ని దెబ్బతీస్తున్నాయి. ఇటీవల సంగారెడ్డి డీసీసీ సమావేశంలో ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యత లేకపోవడంపై నాయకులు ఘర్షణకు దిగిన ఘటన కూడా ఈ సమస్యలను మరింత స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, దామోదర రాజనర్సింహ వ్యాఖ్యలు పార్టీ నాయకులకు ఒక హెచ్చరికగా, ఐక్యతకు పిలుపుగా నిలుస్తాయి.

# హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన రేవంత్ రెడ్డి..

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్ : భూకబ్జాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, చెరువుల అట్టడుగు లోతు కల్పించేవి వంటి సమస్యలపై దృష్టి సారిస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈ క్రమంలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసి అమలులోకి తీసుకురావడమనే నిర్ణయం తీసుకుంది. నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. హైదరాబాద్ నగరంలోని బుద్ధభవన్ పక్కనే నిర్మితమైన ఈ హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం 4 గంటలకు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా హైడ్రా సంస్థకు మద్దతుగా నిర్మించబడింది. ఇది ం2 (జీ ప్లస్ 2) అంతస్తులతో ఏర్పాటైంది. 10,500 చ.అ. (చదరపు అడుగులు) విస్తీర్ణంలో స్థలాన్ని ఆక్రమించుకొని నిర్మించారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌కు ఏసీపీ తిరుమల్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ స్టేషన్లో ఆరు మంది ఇన్‌స్పెక్టర్లు, 12 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు (%ూ×%లు), 30 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించనున్నారు. పూర్తి స్థాయి బలగాలతో ఈ స్టేషన్ కార్యాచరణ ప్రారంభించనుంది. ఈ పోలీస్ స్టేషన్ ప్రత్యేకంగా చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములు వంటి వాటిపై జరిగిన ఆక్రమణల కేసులపై దృష్టి పెట్టనుంది. ఇప్పటికే ఇతర పోలీస్ స్టేషన్లలో నమోదు అయిన పలు భూకబ్జా కేసులను, నూతనంగా ఏర్పాటైన హైడ్రా పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసే అవకాశముంది. దీనివల్ల సంబంధిత వ్యవహారాలపై మరింత వేగంగా స్పందించేందుకు, నిర్భయంగా చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది. ఇప్పటి వరకు హైడ్రా విభాగం అధికారికంగా సమన్వయ చర్యలు చేపట్టే స్థాయిలో ఉన్నా, ఇప్పుడు ప్రత్యేక పోలీస్ స్టేషన్‌తో అనుసంధానమవడం వల్ల ఈ విభాగానికి మరింత అదనపు బలం లభించనుంది. డిజాస్టర్ , ఫైర్ విభాగాల మాదిరిగా, హైడ్రా కూడా స్వంతంగా కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం వంటి అధికారం కలిగిన వ్యవస్థగా ఎదుగుతుంది. ఇప్పటికే ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, చెరువుల దుస్థితి వంటి అంశాలు నగర అభివృద్ధికి ప్రధాన అడ్డంకులుగా మారాయి. ఈ సమస్యలను పట్టించి తగిన చర్యలు తీసుకోవడంలో హైడ్రా పోలీస్ స్టేషన్ కీలక పాత్ర పోషించనుంది.

## సురేపల్లి సుజాతను అరెస్టు చేయాలి

కరీంనగర్: ఆపరేషన్ సిందూర్ పై అనుచిత పోస్ట్ పెట్టిన శతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేపల్లి సుజాతను సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీ అధికారులకు బీజేపీ నేతలు పిర్యాదు చేసారు. దేశ భద్రతను, ఆర్మీనీ కించపరుస్తూ సోషల్ మీడియాలో సురేపల్లి సుజాత పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఆమెను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని బీజేపీ మహిళ నేతల ఆందోళన. శతవాహన యూనివర్సిటీ ముందు దిష్టి బొమ్మ దగ్ధం చేసారు.

## ఆపరేషన్ సిందూర్ అద్భుతం

మొదటిపేజీ తరువాయి...

భారత త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పాకిస్థాన్, ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై చేసిన దాడులు విజయవంతంగా పూర్తి చేసిందని అన్నారు. భారత సైన్యం సమర్థవంతంగా శత్రువుల మీద దాడి చేసి భారత సైన్య లక్ష్యాలను పూర్తి చేసి పాకిస్తాన్‌కి సరైన గుణపాఠం చెప్పిందని అన్నారు. గురువారంకోదాడ పట్టణంలో వెంకటేశ్వర మల్టీస్పెషాలిటీ–హాస్పిటల్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. పట్టణంలో మెరుగైన వైద్యం సేవలు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. కాగా.. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవడంతో ర్యాలీ నిర్వహించాలని భారత సైన్యానికి సంఘీభావంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు.

## పాక్ ఆర్మీ కేంద్రాలపై డ్రోన్ లతో భారత్ దాడి


మొదటిపేజీ తరువాయి...

ఇజ్రాయేల్ నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక హరూప్ డ్రోన్ లను రంగంలోకి దించింది.. కరాచీ, లాహోర్, సియోల్ కోట్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేసి పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. లహోర్ లోని పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై చేసిన దాడిలో ఏకంగా అర్మీ గగనతల రక్షణ వ్యవస్థ మొత్తం తుడుచుపెట్టుకుపోయింది. చైనా నుంచి %నాు%-9 రక్షణ వ్యవస్థను పాక్ కొనుగోలు చేసింది.. ఈ వ్యవస్థ ఏకంగా రూ.1600 కోట్లు.. మొత్తం భారత్ డ్రోన్ దెబ్బతో సర్వనాశనం అయింది..

లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం ధృవీకరించింది.. ఇస్లామాబాద్ మినహా అన్ని ప్రధాన నగరలోని ఆర్మీ బేస్ లపై దాడులు చేసినట్లు భారత్ ప్రకటించింది.. ఒక డ్రోన్ దాడితో రావల్పిండిలోని క్రికెట్ స్టేడియం ధ్వంసమైంది.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసమే రాజీవ్ యువవికాసం

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి08:** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులకు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో రెవెన్యూ ప్రత్యేక ఉప పాలనాధికారి డి.చంద్రకళ, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి జనార్ధన్లతో కలిసి రాజీవ్ యువ వికాసం అక్షరాస్యత (నిల్ప్), ఎస్.ఎస్.సి. ఫలితాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు ఆర్థిక రుణ సదుపాయం కల్పించి ఉపాధి పొందే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అక్షరాస్యత కార్యక్రమంలో జిల్లాలోని కాసిపేట మండలాన్ని ఎంపిక చేసుకొని 100 శాతం అక్షరాస్యత మండలంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిద్దేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి. వార్షిక పరీక్షా ఫలితాలలో జిల్లా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని, మున్ముందు మరింత ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి08:** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టాస్క్ శిక్షణ కేంద్రం ద్వారా శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టాస్క్ అధికారి సాయికుమార్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ మొదటి విడతలో ఎంపికైన 40 మంది నిరుద్యోగ యువతకు శిక్షణలో భాగంగా సి, సి, జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎ అండ్ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు శిక్షణలో పొందిన అనుభవంతో అందివచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని తెలిపారు. ఈకార్యక్రమంలో శిక్షకుడు శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిపి అనుమతులు లేకుండా గ్రామాలలో ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదు

**-మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్**





మంథని ప్రతినిధి మే 08: గ్రామ పంచాయతీల అనుమతి లేకుండా గ్రామాలలో ఎవరు కూడా ఎటువంటి నిర్మాణ పనులు చేయరాదని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ హెచ్చరించారు. గురువారం మంథని మండలంలోని గుంజపడుగు గ్రామ పంచాయతీని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా తనిఖీ నిర్వహించి గ్రామ పంచాయతీ రికార్డులను, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. శేగ్రిగేషన్ షెడ్ లో కంపోస్టు ఎరువు తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది కి తగు సూచనలు జారీ చేశారు. వైకుంఠధామం మరియు నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయాలని, గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. గుంజపడుగు పంచాయతీ సమీపంలోని మంచి నీటి వాటర్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును ఎప్పటికప్పుడూ శుభ్రపరచి క్లోరినేషన్ చేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ పట్టణ సీఐ గా టీ.కరుణాకర్ బాధ్యతలు స్వీకరించారు



హుజురాబాద్ : మే 8: హుజురాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సిఐ గా టీ కరుణాకర్ గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో శాంతి పరిరక్షణ చర్యలు పూర్తిస్థాయిలో నిర్వహిస్తానన్నారు. ప్రజలు తన సమస్యలను నిర్భయంగా పోలీస్ స్టేషన్ వచ్చి మీ యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. హుజురాబాద్ పట్టణంలో శాంతి భద్రతలను నెలకొల్పే విధంగా అన్ని విధాల కృషి చేస్తానన్నారు. చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన సిఐ కి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించండి...

**గోదావరిఖని ఏసిపి మడత రమేష్.**



కమాన్ పూర్, మే 8.: ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మీ లక్ష్యాలను అధిగమించాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. ఎయిట్ ఇంక్ లైన్ కాలనీకి చెందిన స్పందన పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.క్రమశిక్షణతో బాగా చదివి మీ లక్ష్యాలను సాధించు కోవాలని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. తను చాంబర్లో ఇటీవల ఎస్ఎస్సి పరీక్షలలో అత్యధిక మార్పులు సాధించిన స్పందన మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులను సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రమశిక్షణతో చదువుపై పట్టు పెంచుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని తద్వారా మీరు ఎంచుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్ బాగుండాలంటే విద్యార్థిని విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని అప్పుడే చదువుపై శ్రద్ధ అలవాటు ఉందని అన్నారు. యోగ క్రీడలద్వారా శరీరాన్ని ఆరోగ్యవంతంగాఉంచుకొని ముందుకు సాగాల ని విద్యార్థులను కోరారు. పిల్లలు ఎంచుకున్న మార్గాన్ని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.తనయ 575, ఏ. భాను శ్రేయ 567, ఎం.అక్షర 562, కే.శ్రీజ 561, ఏ.ప్రభాస్ 559, ఈ. స్ఫూర్తి 554, ఏ.ప్రణవ్ 538, ఎన్. శ్రీ హర్షిని 536, సిహెచ్.ఆశ్రిత 528, యు.అనన్య, పి.వినయ్ 524, వి.ఆశ్రిత 511 శాలువాతో ఏసిపి రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదెల యాదవ్, ప్రిన్సిపాల్ ఆర్.రవీందర్ రావు, ఉపాధ్యాయులు సుహాసిని, సునీత తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి08:** సెటిల్మెంట్, భూరికార్డుల కమీషనర్ , డైరెక్టర్ ఆఫ్ సర్వే ఆదేశాల ప్రకారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు అర్హత గల వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు మీ-సేవ కేంద్రాల ద్వారా ఈ నెల 17వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో 50 రోజుల శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్లో గణితంలో 60 శాతం మార్కులు సాధించినవారు, ఐ.టి.ఐ. / డ్రాఫ్ట్మన్ (సివిల్) / డిప్లొమా (సివిల్) / బి.టెక్ (సివిల్) సమాన అర్హత గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఓ.సి. అభ్యర్థులు 10 వేల రూపాయలు, బి.సి. అభ్యర్థులు 5 వేల రూపాయలు, ఎస్.సి. / ఎస్.టి. అభ్యర్థులు 2 వేల 500 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని, వివరాలకు 9676993237, 9848163493 నంబర్లలో సంప్రదించవచ్చని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అపరేషన్ సింధూర్



**జననినాదం,జైనూర్,మే 08:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం పైప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదలు తెలిపారు. గురువారం జైనూర్ మండలకేంద్రంలోని అయన విలేకరలతో మాట్లాడుతూ... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆపరేషన్ సింధూర్విజయవంతంతో ఆత్మకు శాంతి చేకురుతుందన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత దేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకు పుట్టించేలా చేసిందన్నారు. ప్రజలు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా ఉండాలని కోరారు. విజయవంతం అయిందని విశ్వ హిందు పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు ఆత్రం భీంరావ్ అన్నారు.

# భూమి పూజకు గవర్నర్ ని ఆహ్వానించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు

రాజన్న సిరిసిల్ల : మే 8 వ తేది ప్రపంచ రెడ్ క్రాస్ డే, అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు హేంద్రి డునంట్ పుట్టినరోజు సందర్భంగా గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర రాజభవన్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం కొరకు వేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వేములవాడ మండలం తిప్పాపూర్ గ్రామంలో వెయి (1000) గజాల ప్రభుత్వ భూమిని ఇండియన్ క్రాస్ రక్తనిధి కేంద్రం కోసం కేటాయించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, సిరిసిల్ల జిల్లా కమిటీ అడ్వైజర్ ఈ .వి.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు గుడ్ల రవి, స్టేట్ కమిటీ సభ్యులు ప్రయాకర్ రావు వేణు కుమార్ లు రక్త నిధి కేంద్రం భూమి పూజకు రాష్ట్ర గవర్నర్ ని ఆహ్వానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి తప్పకుండా వస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం

**వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు**

**ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన**

**పాల్గొన్న నలుగురు మంత్రులు**





ఖమ్మం,మే08: ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు- ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు- ఖర్చు చేసిందన్నారు. వరంగల్లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైౖ విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు- చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ- వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ-వర్ సెంటర్ ఏర్పాటు- చేస్తున్నామని, వరంగల్లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు-చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్ను ఏర్పాటు- చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు- చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు-లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు-లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.





## అసాంఘిక, చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న

# వ్యక్తులే లక్ష్యంగా..

# "ఆపరేషన్ చబుత్రా"

### గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అధ్వర్యంలో.. అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు

గోదావరిఖని :రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ గారి పర్యవేక్షణ లో ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా ను నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తో కలిసి బైక్ పై పెట్రోలింగ్ చేస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్ల పై గుంపులుగా జులాయిగా తిరుగుతూ ప్రజలను ఇబ్బందిలకు గురిచేస్తూ, మద్యం సేవించి రోడ్లపై ద్విచక్ర వాహనాలతో తిరుగుతున్న యువకులను, అనుమానస్పదంగా తిరుగుతున్న వారిని ఉన్న 60 మంది యువకులను, 29 బైక్ లు, 01, కారు అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన వారికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, పట్టుబడిన వారిపై ఇ - పెట్టి కేసు నమోదు చేసి, కౌన్సిలింగ్ నిర్వహించి భవిష్యత్తు మరల పట్టుబడినచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి మాట్లాడుతూ...ఆ కారణంగా ఎలాంటి పని లేకుండా అవసరమైతే తప్ప అర్ధరాత్రి దాటిన తర్వాత ఎవరు కూడా వీధుల్లో తిరిగరాదని తెలిపినారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ, గుంపులుగా కనబడితే వారిని అరెస్ట్ చేసి వాహనాలను సీజ్ చేస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి రాత్రి వేళలో ఆ కారణంగా బయటికి వెళ్లకుండా చూడాలని తెలపడం జరిగింది. యువత ఏలాంటి చెడు మార్గాలకు వెళ్లకుండా తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి పూట బయట తిరుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది. ఆపరేషన్ చభుత్ర లో పట్టుబడిన వారి యొక్క వెహికల్స్ ను స్వాధీనం చేసుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి తెలిపినారు. ఈ యొక్క ఆపరేషన్ చభుత్ర లో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, శ్రీనివాస్, భూమేష్, కోటేశ్వర్ లు, పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు..

## రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన వారిని గుర్తించాలి

### ఈజీఎస్ పనులు పరిశీలినజిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: :ఆసిఫాబాద్ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో అర్హులైన వారికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. జైనూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మన్కు గూడ జీపీలో తాగునీటి పథకాలు. ఈజీఎస్ పనులను పరిశీలించి నీటి వనరుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి నిరంతరాయంగా తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని.మిషన్ భగీరథ పథకంలో నల్ల కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని. గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నీటిని ఒడిసిపట్టేందుకు, భూగర్భ జలాలను పెంపొందించేందు కు వాటర్ రీఛార్జ్, హార్వెస్టింగ్ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు.

## కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం

# అభినందనీయం

### వైద్యశాలలు వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వ్యవహరించాలి
### పేదలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం అందించాలి
### మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి
### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



సూర్యాపేట జిల్లా: నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడ కు అందుబాటులోకి తేవడం అభినందనీ యమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమ న్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయా లు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటు లో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావాజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కారించాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి మే 8: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక మరియు తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమ యంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ రవి, తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు

### - 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రజలకు ఆధునిక వసతులతో కూడిన మెరుగైన వైద్య సదుపాయాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు పెంచుతూ రూ.51 కోట్ల వ్యయంతో నిర్మించిన తలపెట్టిన ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి ఆయన ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన చేచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడగగానే 51 కోట్లు మంజూ రు చేశారని తెలిపారు.పెద్దపల్లి ఆసుపత్రిలో ఈ 15 నెలల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. దీంతో ఈ జిల్లా ఆస్పత్రికి వివిధ మండలాల నుంచి రోజు సుమారు రోజుకు 800 మంది ఆ పైన వచ్చి పరీక్షలు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలనే ఉద్దేశంతో నిరుపేదలకు అన్ని రకాల వైద్యం అందించాలని ఉద్దేశంతో ఈ 15 నెలల కాలంలో అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలను సమకూర్చ డం జరిగిందన్నారు. దీంతో నెలలో 200 ప్రసవాలు జరుగుతున్నాయని వివరించారు. గర్భవతులు పరీక్షల కోసం వస్తే గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో స్కానింగ్ సెంటర్ లేక ప్రైవేటులో సుమారు 3500 రూపాయలు పెట్టి పరీక్షలు చేసుకునేదని ప్రస్తుతం గర్భవతులకు స్కానింగ్ సెంటర్ కూడా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్థోపెడిక్ ఆపరేషన్లు కూడా ఒక్క నెలలో 52 మందికి చేయడం జరిగింది అన్నారు. సుమారు 40 మందికి జనరల్ సర్జరీలు కూడా జరిగాయి అన్నారు. గతంలో డెంటల్ కు సంబంధించిన పరికరాలు డాక్టర్లు లేక ప్రైవేటు ఆస్పత్రి వైపు మొగ్గు చూపేవారని ప్రస్తుతం డెంటల్ కు సంబంధించిన పరికరాలు కూడా ఈ ఆస్పత్రిలో అందుబాటులో ఉండి ఒక్క నెలలోనే సుమారు 300 మందికి డెంటల్ వైద్య పరీక్షలు కూడా నిర్వహించడం జరిగింది అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల లో గుండె పరీక్షలు చేయించుకుంటే సుమారు 4,500 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ప్రస్తుతం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా ఉన్నాయని, 2 డి కో, ఈసీజీతోపాటు ఎంజీయోగ్రామ్ పరీక్షలు కూడా డాక్టర్లు చేస్తున్నారన్నారు. నెలకు సుమారు 200 మంది గుండె సంబంధించిన పరీక్షలు కూడా చేసుకోవడం జరుగుతుంది అన్నారు .ఈ 15 నెలల కాలంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో పాటు డాక్టర్లు అందరూ అందుబాటులో ఉంటున్నారన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల శస్త్ర చికిత్సలు , డెలివరీలు, తదితర వైద్యం అందిస్తున్న డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఆరోగ్య శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మద్దతు

### -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య



మంథని ప్రతినిధి, మే 08: సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ మద్దతు ఇస్తున్నదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు.గురువారం మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. మూడవసారి బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికులకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకుంటుందని రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేశామని చెప్పుతూనే అంతర్లీనంగా ఆ నల్ల చట్టాలు మళ్లీ తెరమీదకి తెచ్చి అమలు చేసే ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. కార్మికులకు ఉరితాల్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చారని అన్నారు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఏ మహేశ్వరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ ,నాయకులు గొర్రెంకల సురేష్,ఆర్ల సందీప్,మంథని లింగయ్య, బూడిద రాజేందర్, బోసల్లి సదానందం, మంథని సమ్మయ్య, బూడిద రవీందర్, మంథని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సబ్సిడీ లోన్స్ పై కొత్త కొర్రీలు మానుకోవాలి:బిజెపి మండల ప్రధాన కార్యదర్శి

రామడుగు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ లోన్ పథకాల్లో కొత్తకోర్రీలు రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ రామడుగు మండల ప్రధాన కార్యదర్శి పూరెళ్ల శ్రీకాంత్ గౌడ్ ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద సబ్సిడీ లోన్ సిబిల్ స్కోర్ కారణం లేకుండా ఇవ్వాలని కరోనా మహమ్మారి సమయంలో అనేక మంది యువత రుణ వాయిదాలు చెల్లించ లేకపోయిన నేపథ్యంలో వారి సివిల్ స్కోర్ లు దెబ్బ తిన్నాయని దీంతో ఇప్పుడు వారు ప్రభుత్వం ద్వారా ఇచ్చే సబ్సిడీ లోన్లకు కూడా అనర్హులవు తున్నారని బిజెపి రామడుగు మండల ప్రధాన కార్యదర్శి పూరెళ్ల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కరోనా సమయంలో ఉద్యోగాలు పోయి ఆర్థికంగా నష్టపోయి ఇప్పుడు మళ్లీ స్థిరపడేందుకు ప్రయత్నిస్తే సిబిల్ స్కోర్ తప్పనిసరి కాకుండా ప్రత్యామ్నాయ ప్రమాణాలను పరిశీలిం చాలని ప్రభుత్వ పథకాల ఉద్దేశ్యం ఆర్థికంగా వెనుకబడిన యువతకు సహాయం చేయడమేనని సిబిల్ అడ్డుగా మారకూడదని రామడుగు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పూరేల్ల శ్రీకాంత్ గౌడ్ అన్నారు.



జననినాదం



# పాక్ వెన్నులో వణుకు పుట్టించిన 'రఫేల్'..!

హైదరాబాద్,: నిశిరాత్రి ఏవో రయ్యిమంటూ వస్తున్నట్టు రాడార్‌లో అలర్ట్ మెసేజీ. ఏమైందోనని చూస్తే.. కొన్ని డ్రోన్లు ఎదురుగా వస్తున్నాయి. వాటి సంగతేంటో చూద్దామని ట్రాకింగ్ వ్యవస్థను వాటి మీదకు మళ్లించారు. అలా రాడార్‌తో సహా వాళ్ల దృష్టి అటు వైపునకు మళ్లిందో లేదో ఇటు నుంచి కొన్ని యుద్ధ విమానాలు మూకుమ్మడిగా ఎటాక్ ప్రారంభించాయి. లిప్తపాటులో క్షిపణి ప్రయోగాలు, బాంబుల మోత. అయ్యయ్యో.. ఏమైందోనని వాళ్లు తేరుకొన్నారో లేదో.. అంతకు ముందు ఉరికివచ్చిన డ్రోన్లు క్లిక్‌మంటూ ఫొటోలు, వీడియో రికార్డింగులు. ప్రతిదాడికి సిద్ధమవుదామనుకొంటుండగానే ఇటు విమానాలు గాయబ్.. అటు డ్రోన్లు మటుమాయం. ఇదేదో హాలీవుడ్ థ్రిల్లర్ మూవీ అనుకొంటే పొరపాటే. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత త్రివిధ దళాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ఇలాగే జరిగిందని రక్షణ రంగ నిపుణులు చెప్తున్నారు.

ప్లాన్ ప్రకారం కన్‌ఫ్యూజన్: రక్షణ రంగ నిపుణుల కథనం ప్రకారం.. పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా భారత రక్షణ దళం సరిహద్దుల్లో భద్రతను పటిష్టం చేసింది. ఇందులో భాగంగా పాక్ సరిహద్దుల్లో మంగళవారం రాత్రి పొద్దుపోయాక డ్రోన్లతో రెక్కీ నిర్వహించింది. రెక్కీలో పాల్గొన్న డ్రోన్లలో కొన్ని పాక్, పీవోకేలోని ఉగ్ర శిబిరాలకు సమీపంలో తచ్చాడాయి. అయితే, ఈ డ్రోన్ల ఉనికిని పాక్ రక్షణ దళానికి చెందిన రాడార్లు గుర్తించాయి. దీంతో ఆయా డ్రోన్లను ట్రాక్ చేయడంలో పాక్ సేనలు మునిగిపోయాయి. ఇదే అదునుగా రాఫెల్ యుద్ధ విమానాలు సెకండ్ల వ్యవధిలో తొమ్మిది ఉగ్ర స్థావరాలపై స్కాల్ప్ క్షిపణులను, స్టార్మ్ బాంబులను (హ్యామర్ బాంబులు) జారవిడిచాయి. శిబిరాల ధ్వంసరచనలో లాయిటరింగ్ మ్యూనిషన్ (ఆత్మాహుతి డ్రోన్లు) కూడా భాగమయ్యాయి. ఈ హఠాత్పరిణామానికి షాక్‌కి గురైన పాక్ సేనలు.. రాడార్ ట్రాకింగ్ సిస్టమ్‌ను యుద్ధ విమానాల వైపునకు మళ్లించాయి. ఇదే అదునుగా అక్కడే తచ్చాడుతున్న భారత డ్రోన్లు ఉగ్ర శిబిరాల దాడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కెమెరాలతో బంధించాయి. దాడులు జరిగాయన్న ఆధారాల కోసమే ఈ విధంగా చేశాయి. పాక్ సేనలు ప్రతిదాడులకు అప్రమత్తమయ్యే లోగా వాయువేగంతో స్వదేశానికి పరుగుపెట్టాయి.

## ఆపరేషన్ సిందూర్‌లో తొలిసారి వినియోగం..!
## తొలిసారి ఫ్రెంచ్ మేడ్ ఫైటర్‌జెట్ల వినియోగం
## దాయాది ఆర్మీ తేరుకునేలోపే అంతా గాయబ్
## త్రివిధ దళాల ఆపరేషన్ జరిగిన తీరు 'అబ్బురమే'

పొరబడి.. ఆ తర్వాత: 'ఆపరేషన్ సిందూర్'తో పూర్తిగా దెబ్బతిన్న పాక్.. ఐదు భారత యుద్ధ విమానాలను కూల్చేశామంటూ అసత్య ప్రచారానికి తెరతీసింది. దీంతో ఎయిర్‌ఫోర్స్ వర్గాలు స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్'లో ఎలాంటి నష్టం జరుగలేదని, విమానాలు సహా అందరూ సురక్షితంగా తిరిగొచ్చారని వివరించింది.

అడ్డుకోవాలని అంతలోనే..: ఉగ్ర శిబిరాలపై దాడులు చేసి వెనక్కి వస్తున్న రాఫెల్ యుద్ధ విమానాలను అడ్డుకోవడానికి చైనాకు చెందిన శక్తిమంతమైన జేఎఫ్-17, పాక్‌కు చెందిన ఎఫ్-16 విమానాలు ప్రయత్నించాయి. అయితే, వాటి ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి. ఈ క్రమంలో ఆయా విమానాలను భారత్ కూల్చేసింది. అయితే, ఈ విషయాన్ని పాక్ తొలుత అంగీకరించనప్పటికీ, ఆ తర్వాత ఒప్పుకోవాల్సి వచ్చింది. పాక్‌కు ఎఫ్-16 విమానాలను అమెరికా సరఫరా చేసింది. ఇదిలాఉండగా.. హనుమంతుడు లంకకు వెళ్లి కాల్చేసి వచ్చినట్టు.. తాము ఉగ్ర శిబిరాలను పేల్చేశామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. దీన్ని బట్టి రఫేల్ యుద్ధ విమానాల సాయంతో ఉగ్ర శిబిరాలపై భారత్ క్షిపణి, డ్రోన్ దాడులు నిర్వహిం చిందన్న విషయం అర్ధమవుతున్నది.స్కాల్ప్ క్షిపణులు, హ్యామర్ బాంబులు (స్టార్మ్ బాంబులు), లాయిటరింగ్ మ్యూనిషన్ (ఆత్మాహుతి డ్రోన్ల)ను వాడినట్టు రక్షణ రంగ నిపుణులు చెప్తున్నారు.

# గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్‌లో మరోసారి లేఆఫ్స్..

## నెల వ్యవధిలోనే రెండోసారి..!




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, టారిఫ్ వార్, అమెరికాలో మాంద్యం భయాలు, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటివరకు సుమారు 100 కంపెనీలు 27 వేల మందికిపైగా ఉద్యోగులపై వేటు వేశాయి. తాజాగా గ్లోబల్ టెక్ దిగ్గజం 'గూగుల్' ఉద్యోగులకు మరోసారి లేఆఫ్‌లు ప్రకటించింది. సేల్స్, పార్ట్‌నర్‌షిప్ విభాగాలను పర్యవేక్షించే తమ గ్లోబల్ బిజినెస్ ఆర్గనైజేషన్‌లో 200 మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కంపెనీలో పునర్‌వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగానే లేఆఫ్స్ ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇక నెల రోజుల వ్యవధిలోనే గూగుల్ తన ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించడం ఇది రెండోసారి కావడం గమనార్హం. గత నెల 11వ తేదీన కూడా ప్లాట్‌ఫామ్, డివైజ్ యూనిట్లలో పనిచేసే వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్, పిక్సెల్ ఫోన్లు, క్రోమ్ బ్రౌజర్లలో పనిచేసే ఉద్యోగులపై ఈ వేటు పడింది. ఇక గతేడాది అంటే 2024 డిసెంబర్‌లో 10 శాతం మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఏడాది (2023) జనవరిలో 12 వేల మంది ఉద్యోగులను గూగుల్ తొలగించింది. ఇటీవలి కాలంలో చిన్నా పెద్ద తేడా లేకుండా అన్ని కంపెనీలు పలు కారణాలు చూపుతూ పెద్దఎత్తున ఉద్యోగులను తొలగించాయి. లేఆఫ్స్.ఎఫ్‌వై వెబ్‌సైట్ వివరాల ప్రకారం, 2025లో సాంకేతిక రంగంలో 100 కంపెనీలు 27,762 మంది ఉద్యోగులను తొలగించాయి. అంతకుముందు ఏడాది టెక్ రంగంలో 549 కంపెనీలు 1,52,472 మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. 2023లో 1,193 కంపెనీలు 2,64,220 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి.

# సిబి అధికారిగా బెదరింపులు

## కూపీ లాగితే లేడీ పోలీస్ పాత్ర ఉన్నట్లు గుర్తింపు


విశాఖపట్నం,మే8 : విశాఖపట్నంలో నకిలీ ఏసీబీ అధికారి కలకలం సృష్టించాడు.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖలోని ఆదర్శనగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటూ..రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణిని కలిసి.. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకుని.. మీ ఆఫీస్‌లో అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉందంటూ బెదరించాడు.. అయితే, ఏసీబీ అధికారినంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన అతడిని విశాఖ పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే, నకిలీ ఏసీబీ అధికారి కేసులో సంచలన అంశాలు వెలుగు చూస్తున్నాయి.. నకిలీ ఏసీబీ అధికారి కేసులో ఊహించని ట్విస్ట్ వచ్చింది. నకిలీ ఏసీబీ వెనుక కిలాడీ లేడీ ఖాకీ ఉన్నట్టుగా అధికారులు చెబుతన్నారు.. ఆ కిలాడీ లేడీ ఖాకీ ఎవరో కాదు.. గతంలో నోట్ల మార్పిడి కేసులో సంచలనంగా మారిన రిజర్వుడు ఇన్స్పెక్టర్ స్వర్ణలత.. ఈ ఘటనతో లేడీ పోలీస్ స్వర్ణలత తన తీరు మార్చుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. సస్పెండ్ అయ్యి జైలుకి వెళ్లొచ్చినా ఆమె వ్యవహార శైలిలో మార్పురాలేదు. మధురవాడ సబ్ రిజిస్టర్‌ను బెదిరించిన కేసులో ఈమె పాత్ర ఉందని తేల్చారు పోలీసులు... నకిలీ ఏసీబీ సుధాకర్ ను అడ్డుపెట్టుకొని డబ్బుల కోసం ఈ ఆగడాలకు దిగారట.. సుధాకార్ కాల్ లిస్ట్ ఆధారంగా స్వర్ణలత బండారం బట్ట బయలు అయినట్టు- అయ్యింది.. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు స్వర్ణలత.. ఈ వ్యవహారంలో వెలుగు చూడడంతో కిలేడీ లేడీ పోలీస్ పరారీలో ఉన్నారు. దీంతో, స్వర్ణలత కోసం పోలీసుల ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు..

# హెలికాప్టర్ కూలి ఆరుగురు పర్యాటకుల మృతి

డెహ్రాడూన్,మే8 : ఉత్తరాఖండ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో వెళ్తున్న ఓ హెలికాప్టర్ కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు పర్యాటకులు మృతి చెందారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరకాశీలో గంగోత్రి వైపు వెళ్తున్న ఒక ప్రైవేటు- హెలికాప్టర్ గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో కూలిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో హెలీకాప్టర్‌లో ఏడుగురు ప్రయాణికులు ఉన్నారు. వారిలో ఆరుగురు మృతి చెందగా.. ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు, సహాయక సిబ్బంది ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

# ఆపరేషన్ సిందూర్‌లో త్రివిధ దళాలు..

## 1971 తర్వాత సంయుక్తంగా దాడి చేయడం ఇదే తొలిసారి..!



న్యూఢిల్లీ, : భారత త్రివిధ దళాలు సమన్వయంతో ఏకకాలంలో పాకిస్థాన్‌పై విరుకుపడ్డాయి దాదాపు సంవత్సరాల తరువాత త్రివిధ దళాలు కలిసి శత్రు స్థావరాలపై దాడి చేయడం ఇదే మొదటిసారి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రతీకార దాడిలో భారత సైన్యం నౌకాదళం వైమానిక దళం కలిసి పనిచేశాయి ఇంతకముందు జరిగిన భారత్ పాక్ యుద్ధంలో 1971లో జరిగిన భారత్-పాక్ యుద్ధంలో త్రివిధ దళాలు ఇదే విధంగా సమన్వయంతో దాడులు చేశాయి. ఆ తరువాత సీమాంతర ఉగ్రవాదాన్ని నిర్వీర్యం చేయాలన్న భారత దృఢ సంకల్పాన్ని చాటుతూ మరోమారు త్రివిధ దళాలు కలిసి బరిలోకి దిగాయి. ఈ దాడుల్లో మూడు దళాలు తమకు నిర్దేశించిన పాత్రను ఎటువంటి లోపాలు లేకుండా పోషించాయి. ఆపరేషన్ సిందూర్‌లో వైమానిక దళం రాఫెల్ జెట్ విమానాల సాయంతో దాడులకు నేతృత్వం వహించింది. భారత గగనతలం నుంచే పాక్ భూభాగంపైకి స్కాల్ప్ దీర్ఘశ్రేణి క్షిపణులను, హ్యామర్ బాంబులను ప్రయోగించింది. మిరాజ్-2000, సుఖోయ్-30ఎంకేఐ యుద్ధ విమానాలు తోడు నిలవగా, పాక్ గగనతలంలోకి వెళ్లకుండానే దాడులు చేసింది. పాక్ నుంచి ఎదురయ్యే ప్రతీకార దాడులను తిప్పికొట్టడానికి భారీ ఎత్తున వైమానిక విన్యాసాలు ప్రదర్శిస్తూ, గగనతలంలో గస్తీ నిర్వహించాయి.భారత సైన్యం నియంత్రణ రేఖ వెంట సమన్వయంతో కూడిన నిఘా సమాచారాన్ని సేకరించింది. ఫార్వర్డ్ లాంచ్‌ప్యాడ్‌ల నుంచి కామికేజ్ డ్రోన్‌ల సాయంతో ఫిరంగి దాడులు చేసింది. భారత వైమానిక దాడుల అనంతరం కుప్వారా, పూంచ్,రాజౌరీ, బారాముల్లా ప్రాంతాలలో పాక్ నుంచి మొదలైన ప్రతీకార దాడులను తిప్పికొట్టింది.నౌకాదళం లాజిస్టికల్, ఐఎస్ఆర్ (ఇంటెలిజెన్స్, నిఘా,గూఢచర్య పర్యవేక్షణ) రూపంలో మద్దతునిచ్చింది. భారత భూభాగం నుంచి డ్రోన్‌లను ప్రయోగించడంలో భాగస్వామ్యమైంది.సముద్ర మార్గంలో పాక్ నుంచి ఎదురయ్యే ముప్పును పర్యవేక్షించేందుకు, తిప్పికొట్టేందుకు అరేబియన్ సముద్రంలో అప్రమత్తంగా ఉన్నది

# పాస్టర్లు దేశంలో శాంతి కోసం ప్రార్థనలు చేయాలి

## -దైవజనులు సలాడి శ్యాం నెహెమ్యా



మంథని ప్రతినిధి, మే 08 : ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో దేశంలో శాంతి నెలకొల్పేందుకు పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని హైదరాబాదు నుండి వచ్చిన దైవజనులు సలాడి శ్యాం నెహెమ్యా అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఓపెన్ డోర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ పాస్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పేరిట దేశంలో అశాంతి నెలకొన్నదని యుద్ధాలు జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. యుద్దాలు జరగకుండా దేశంలో శాంతి నెలకొనే విధంగా ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరికుమార్,పాస్టర్లు దూడ మహేష్,ప్రకాష్ పాల్,కలువల సామ్యూ ల్, గద్దల రాజేష్, కోటేష్ చందు, హనోక్, ప్రకాష్ నతానియల్, అబ్రహం, దయాకర్, రాయుడు, జాన్ వెస్లీ, బొడ్డు సామెల్, డేవిడ్, రాజా, కిరణ్ కుమార్, సంఘ పెద్దలు ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, అందే రమేష్, ఓపెన్ డోర్ మినిస్ట్రీస్ ప్రతినిధులు పోతరాజు శ్యామ్, పాస్టర్లు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# వేసవి ఎండల్లో అకాల వానలు.. ఎందుకీ వైపరీత్యం..

హైదరాబాద్, : వేసవి కాలంలో, ముఖ్యంగా మే నెలలో, తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 42?45 డిగ్రీల సెల్సియస్‌కు చేరుతాయి. అయితే, ఈ సంవత్సరం వాతావరణంలో ఆకస్మిక మార్పులు కనిపిస్తున్నాయి. విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ప్రకారం, ఈ అసాధారణ వర్షాలకు ఆరు ప్రధాన కారణాలు ఉన్నాయి.

ఉపరితల ద్రోణులు, ఆవర్తనాలు: ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బంగాళాఖాతం ప్రాంతాల్లో ఏర్పడే ఉపరితల ద్రోణులు తెలుగు రాష్ట్రాల్లో ఈదురు గాలులు, వర్షాలకు కారణమవుతున్నాయి.

అల్పపీడన ప్రభావం: బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలు ఆకస్మిక వర్షాలు, పిడుగులను తెస్తున్నాయి.అధిక ఉష్ణోగ్రతలు: అధిక ఉష్ణోగ్రతలు సాయంత్రం వేళల్లో వాతావరణ అస్థిరతను సృష్టించి, వర్షాలకు దారితీస్తున్నాయి.స్థానిక వాతావరణ అస్థిరత: సముద్రం నుంచి వచ్చే తేమ వాయువులు, ఉష్ణోగ్రతల వ్యత్యాసాలు స్థానికంగా వర్షాలను ప్రేరేపిస్తున్నాయి.

సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల: బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం తేమ స్థాయిలను పెంచి, వర్షాలకు కారణమవుతోంది.అర్బన్ హీట్ ఐలాండ్ ఎఫెక్ట్: హైదరాబాద్, విశాఖపట్టణం వంటి నగరాల్లో పట్టణీకరణ వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి, సాయంత్రం వర్షాలు కురుస్తున్నాయి.

అకాల వర్షాల ప్రభావం..: ఈ ఆకస్మిక వర్షాలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ప్రభావం చూపాయి. ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులు, ఈదురు గాలుల కారణంగా 8 మంది మరణించారు, వీరిలో తిరుపతి, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో బాధితులు ఉన్నారు. తెలంగాణలో భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంట నష్టం: మామిడి, అరటి, బొప్పాయి, వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నూజివీడులో 100 ఎకరాలకు పైగా మామిడి పంట నష్టపోగా, చిత్తూరు జిల్లాలో వర్షాలు, గాలులు మామిడి రైతులకు నష్టం కలిగించాయి. తెలంగాణలో 25,000 ఎకరాల్లో పంట నష్టం సంభవించినట్లు అధికారులు అంచనా వేశారు.

ధాన్యం నష్టం: కొనుగోలు కేంద్రాల్లో ఉన్న 5,000 టన్నుల ధాన్యం తడిసి నాశనమైంది.

మౌలిక సదుపాయాల నష్టం: తెలంగాణలో చర్లపల్లి రైల్వే స్టేషన్, సిద్ధిపేటలోని టోల్ గేట్ పైకప్పులు గాలులకు దెబ్బతిన్నాయి.

ప్రాంతాల వారీగా వర్షాల తీవ్రత ఆంధ్రప్రదేశ్: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదయ్యాయి. కాకినాడలో మే 4న 100.5 మి.మీ. వర్షపాతం రికార్డయింది. ప్రకాశం, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.

తెలంగాణ: ఖమ్మం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లో సాయంత్రం వేళల్లో తేలికపాటి వర్షాలు, ఉదయం 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

మరో మూడు రోజులు..: వాతావరణ శాఖ ప్రకారం, ఈ పరిస్థితి మరో2,3 రోజులు కొనసాగేఅవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి సీతారామరాజు, విశాఖపట్టణం, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు, ఇతర ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి.

వేసవిలో వర్షాలు సాధారణమేనా?: వేసవి కాలంలో తేలికపాటి వర్షాలు కురవడం అసాధారణం కాదు, అయితే ఈ సంవత్సరం వర్షాల తీవ్రత మరియు పరిమాణం సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయని వాతావరణ నిపుణులు తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనాలు, సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, స్థానిక వాతావరణ అస్థిరతలు ఈ వర్షాలకు కారణమవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వాతావరణ మార్పులు (క్లైమేట్ చేంజ్) కారణంగా ఇటువంటి ఆకస్మిక వాతావరణ సంఘటనలు పెరుగుతున్నాయి. ఈ ధోరణి భవిష్యత్తులో మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఈ అకాల వర్షాలు, పిడుగులు ప్రమాదకరంగా మారుతున్నందున, ప్రజలు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచిస్తోంది.

పిడుగు హెచ్చరికలను గమనించండి: వాతావరణ శాఖ జారీ చేసే రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను అనుసరించండి.

బహిరంగ ప్రదేశాలను నివారించండి: వర్షం, పిడుగుల సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడకండి.

వ్యవసాయ రక్షణ చర్యలు: రైతులు పంటలను రక్షించడానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడం, తాటాకు షీట్లతో కప్పడం వంటి చర్యలు తీసుకోవాలి.

విద్యుత్ జాగ్రత్తలు: ఈదురు గాలుల సమయంలో విద్యుత్ లైన్లు, పరికరాల నుంచి దూరంగా ఉండండి.

ప్రభుత్వ సహాయం: పంట నష్టం జరిగిన రైతులు స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించి నష్టపరిహారం కోసం దరఖాస్తు చేసుకో వాలి. తెలుగు రాష్ట్రాల్లో వేసవి కాలంలో సంభవిస్తున్న అకాల వర్షాలు వాతావరణ మార్పుల ఫలితంగా రైతులకు, సామాన్య ప్రజలకు సవాళ్లను తెచ్చిపెడుతున్నాయి. ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండడం, ప్రభుత్వ హెచ్చరికలను పాటించడం అత్యవసరం. వాతావ రణ మార్పులను ఎదుర్కొనేందుకు దీర్ఘకాలిక వ్యూహాలు, సాంకేతికతలను అవలంబించడం ద్వారా ఈ సవాళ్లను అధిగమించవచ్చు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



పెద్దపల్లి ప్రతినిధి : రాష్ట్ర రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను గురువారం పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ సభ్యులు మంథని సురేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అనాథలకు పండ్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. అనంతరం మంథని సురేష్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యూ ఐ లో చురుకుగా పని చేసిన పొన్నం ప్రభాకర్ సేవలను గుర్తించి కరీంనగర్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించగా గెలిచి తెలంగాణ ఉద్యమంలో విశేషంగా పోరాటం చేశారని అన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పొన్నం ప్రభాకర్ పోరాడారని కొనియాడారు. రాష్ట్ర మంత్రిగా నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్న గొప్ప వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కూకట్ పల్లి పోలీసు స్టేషన్ దగ్గర చలివేంద్రం

కూకట్ పల్లి: సైబరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు వేసవిని దృష్టిలో పెట్టుకుని బాలానగర్ డివిజన్ లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు పోలీస్శాఖ, ఎన్జీవోల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛవేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న వేళ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారం భించడం జరుగుతుందని అన్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని అని పోలీస్ స్టేషన్ ల దగ్గర స్వచ్ఛమైన నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ రాజేష్, ఎస్సైలు, స్వచ్ఛవేద ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు...


# సెలవుల్లో సందడిగా .. సరదాగా



పిల్లలు బాగా ఇష్టపడేది డ్యాన్స్ చేయటం. కొద్దిగా ప్రోత్సహిస్తే కిర్రాక్ డ్యాన్స్‌లతో దుమ్ము దులిపేస్తారు. అదే డ్యాన్స్ మాస్టర్ వద్ద శిక్షణ ఇస్తే టాపు లేపేస్తారు. పాటకు తగ్గ రిథమ్‌తో డ్యాన్స్‌లు చేయటం పిల్లలకు బాగా ఇష్టం. పిల్లల్లో డ్యాన్స్ నైపుణ్యాన్ని వెలికితీయటం ద్వారా వారిని ప్రోత్సహించటానికి జాషువా సాంస్కృతిక వేదిక శ్రీకారం చుట్టింది. సినిమాల్లోని కొత్త, పాటలు, జానపదాలు, సాంఘిక గేయాలు, కోలాట పాటలు ఏదైనా సంగీతానికి అనుగుణమైన బాణీతో పిల్లలు డ్యాన్స్ కదుతుండటం చూడముచ్చటగా సాగుతోంది. విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) సహకారంతో జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సాహిత్య, సాంస్కృతిక, కళలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు జరుగుతున్నాయి. విద్యార్థినీ విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీసే అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగానే ఈ ఏడాది వేసవిని పురస్కరించుకుని ఆ సంస్థ ఆధ్వర్యంలో విజయవాడలోని విద్యాధరపురం రాయల్ పబ్లిక్ స్కూల్, సింగ్‌నగర్ ప్రకాష్‌నగర్ రుషి పబ్లిక్‌స్కూల్, కృష్ణలంక రాణీగారితోట బాలాజీనగర్ మహితా పబ్లిక్‌స్కూల్, క్రీస్తురాజపురంలోని అంబేద్కర్ పూలే భవన్‌లో ఈ శిబిరాలు కొనసాగుతున్నాయి. ఇందులో వందలాది మంది వరకూ పలు బ్యాచ్‌లుగా శిక్షణలు పొందుతున్నారు.కిర్రాక్ డ్యాన్స్‌లు.. అదిరేటి స్టెప్పులు: వారంతా పిల్లలు.. డ్యాన్స్‌ల్లో దుమ్మురేపుతున్నారు. డ్యాన్స్ మాస్టర్లు స్టెప్పులు ప్రాక్టీస్ చేయిస్తుంటే పిల్లలు చాలా చక్కగా చూడముచ్చటగా నర్తిస్తున్నారు. కిర్రాక్ డ్యాన్స్‌లతో అదరగొడుతున్నారు. బ్రేక్, రాక్ డ్యాన్సులతో కేక పుట్టిస్తున్నారు. బేసిక్ మెథడ్స్ నుంచి అన్ని ఫండమెంటల్ స్టెప్స్ నేర్పిస్తున్నారు. డ్యాన్స్ నేర్చుకోవటానికి ఐదు నుంచి 75 సంవత్సరాలలోపు వయస్సు వారెవరైనా మూడు స్టెప్పులు ముందుగా నేర్చుకోవాలి. అందులో లెఫ్ట్‌లెగ్, రైట్ లెగ్ మూమెంట్స్, బాడీవేవ్స్ డిఫరెంట్ మూమెంట్స్‌లో డ్యాన్సను నేర్పిస్తున్నారు. ఒన్‌టు త్రీ ఫోర్ ఫైవ్ సిక్స్ సెవన్ ఎయిట్ అంటూ స్టప్పులు మూవెంట్స్ ఇస్తుంటే పిల్లలు చక్కగా ప్రాక్టీస్ చేస్తున్నారు. సినిమాల్లోని పాత, కొత్త పాటలకు వీరు ఎంచక్కా డ్యాన్సులు చేసేస్తున్నారు. వెస్ట్రన్, జానపద పాటలకు కూడా చక్కగా స్టెప్పులు వేసేస్తున్నారు. వీరికి డ్యాన్స్ మాస్టర్లు విక్టర్ ఆదిత్య, క్రాంతికుమార్- తిలక్, గోపి, వాసుదేవరావు నేర్పిస్తున్నారు. బి.రాంబాబు, ఎన్.హరినారాయణ, ఎ.అనిల్‌కుమార్, పి.మురహరి, గంథం అంజిబాబులతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విజయవంతానికి కృషిచేస్తున్నారు.విజ్ఞానదాయకం.. దేశభక్తియుతం: విజయవాడలో నాలుగు కేంద్రాల్లో జరుగుతున్న ఈ డ్యాన్స్ సమ్మర్ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహపూరిత వాతావరణంలో పాల్గొంటున్నారు. సినిమాల్లో వేసే చెత్తడ్యాన్సులు కాదండోరు వీరు నేర్చుకునేది. కొన్నిచోట్ల పెళ్లిళ్లు, ఇతర సంబరాలు, ఉత్సవాల్లో మాదిరిగా వెలికి డ్యాన్సులు కాదు వీరు నేర్చుకునేది. పిల్లలకు విజ్ఞానం..సరికొత్త నైపుణ్యత పెంచేలా చక్కటి డ్యాన్సులు నేర్పిస్తున్నారు. రికార్డింగ్ డ్యాన్స్‌ల మాదిరిగా కాకుండా సందేశాత్మక పాటలకు డ్యాన్స్‌లు నేర్పిస్తున్నారు. విజ్ఞానదాయకమైన గీతాలను నిర్వాహకులు ఎంపిక చేయగా వాటినే నేర్పిస్తున్నారు. దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తుచేసే పాటలను సైతం నేర్పిస్తున్నారు. ప్రతిరోజూ ఒక్కో సెంటరులో ఐదు గీతాలను నేర్పిస్తూ ఆ తర్వాత ప్రాక్టీస్ చేయిస్తున్నారు. జానపదం, వెస్ట్రన్, జాతీయ నాయకుడు, పండుగ, సామాజిక అంశాలపై పాటలను నేర్పిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 9, సాయంత్రం 4 గంటలకు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఈ డ్యాన్స్ శిక్షణా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పిల్లలు సందడిగా ఈ శిబిరాల్లో పాల్గొంటూ క్రమశిక్షణతో మెలుగుతూ నృత్యాలు నేర్చుకుంటున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వీరికి సహకరిస్తుండగా పిల్లలే బృందాలుగా ఏర్పడి ఈ కార్యక్రమాలు విజయవంతానికి కృషిచేస్తున్నారు.15న 'డ్యాన్స్ హంగామా': టీవీలో డ్యాన్స్ ఫెర్ఫార్మెన్స్ కోసం ఔత్సాహికులతో 'ఢ' ప్రోగ్రాం నిర్వహిస్తుంటారు. అలాంటి ప్రోగ్రామ్‌ను తలపించేలా 'డ్యాన్స్ హంగామా' కార్యక్రమాన్ని జాషువా సాంస్కృతిక సంస్థ ఏర్పాటు చేసింది. నాలుగు శిబిరాల్లో శిక్షణ పొందిన వారే కాకుండా మరికొంతమంది ఈ కార్యక్రమానికి హాజరు కాబోతున్నారు. ఈనెల 15వ తేదీతో ఈ డ్యాన్స్ శిబిరాలు ముగియనున్నాయి. పిల్లలే తమకు అవసరమైన మెటీరియల్‌ను సిద్ధం చేసుకుని ఆఖరి రోజున ఎంబివికెలోని చుక్కపల్లి పిచ్చియ్య ఎసి ఆడిటోరియంలో జరిగే వేడుకల్లో తమ ప్రతిభను ప్రదర్శించబోతున్నారు. ఇక్కడికి వచ్చే పిల్లలంతా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే. అందుకే కేవలం రూ.100 ఫీజుతో ఈ డ్యాన్స్ శిక్షణను జాషువా సాంస్కృతిక వేదిక ప్రతినిధులు ఏర్పాటు చేయించారు.

ఇవే కాకుండా నృత్యం, చిత్రలేఖనం, పాటలు ఇలా పలు రకాల కార్యక్రమాలతో పిల్లల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీయటానికి కృషి చేస్తోంది. పిల్లల్లో సృజనాత్మకతను హరించివేసే టీవీ, సెల్ సంస్కృతికి వ్యతిరేకంగా అభ్యుదయం..సామాజిక దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఈ క్యాంపులకు విద్యార్థినీ విద్యార్థులు చక్కగా హాజరవుతూ తమ ప్రతిభను మరింతగా పెంపొందించుకుంటున్నారు. జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు, బాధ్యులు ఐజాక్ న్యూటన్ క్యాంపు నిర్వాహకులుగా వ్యవహరించారు.
విజ్ఞానదాయకంగా: అమరావతి బాలోత్సవ కమిటీలు, జనవిజ్ఞాన వేదికల ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిల్లల్లో వైజ్ఞానిక స్ఫూర్తిని పెంపొందించటానికి పలు సమ్మర్ క్యాంపులు కొనసాగుతున్నాయి. విజయవాడ వన్‌టౌన్‌లోని గొల్లపాలెం గట్టు ప్రాంతంలోని శ్రామిక భవన్‌లో అమరావతి బాలోత్సవ కమిటీ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెస్ కోచింగ్, సైన్స్ ప్రయోగాలు, డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ కొనసాగుతోంది. మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య నగర పాలక సంస్థ పాఠశాలలో అమరావతి బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో 9 నుంచి పదో తరగతిలోకి వచ్చే విద్యార్థులకు గణితంపై అవగాహన కల్పిస్తున్నారు. ఎంబివికెలో ప్రతిరోజూ ఉదయం 7.30 గంటల నుంచి 9 గంటల వరకూ స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు జరుగుతున్నాయి. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని నాగళ్ల రాజేశ్వరమ్మ, జానకిరామయ్యల విజ్ఞాన కేంద్రంలో బాలల సంఘం ఆధ్వర్యంలో మ్యూజిక్, డ్యాన్స్, మ్యాజిక్, వైజ్ఞానిక అంశాలు, పిల్లలకు కథలు, డ్రాయింగ్, కళారూపాలపై శిక్షణ ఇస్తున్నారు. మొవ్వ మండలం చినముత్తేవితోపాటుగా పెనమలూరు మండలం యనమలకుదురులో కూడా వేసవి శిబిరాలు కొనసాగుతున్నాయి. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులు కొనసాగుతున్నాయి.

# అమ్మకానికి గోల్కొండ బ్లూడైమండ్



హైదరాబాద్, : గోల్కొండ గనుల్లో లభ్యమైన ఒక అపురూపమైన రాయల్ డైమండ్‌ను మే 14న జెనీవాలో వేలం వేయనున్నారు. 3.24 క్యారెట్ల ఈ నీలిరంగు వజ్రపు ఉంగరం న్యూయార్క్‌లోని క్రిస్టీస్ జ్యుయెలరీ షాప్ ద్వారా వేలం వేస్తారు. ఈ వజ్రం పియర్ ఆకారంలో 23.24 క్యారెట్ల బరువుతో ఉంటుంది.ఒకప్పుడు ఈ ఉంగరం ఇండోర్ మహారాజుదని క్రిస్టీస్ ఇంటర్నేషనల్ జ్యుయెలరీ చీఫ్ రాహుల్ కడాకియా తెలిపారు. ఇలాంటి ఉంగరం ఇంతకు ముందు ఎప్పుడూ వేలానికి రాలేదని ఆయన పేర్కొన్నారు. ఈ వేలంలో దీని ధర సుమారు రూ. 300 కోట్ల నుంచి రూ. 430 కోట్ల మధ్య పలకవచ్చని ఆయన అంచనా వేశారు.ఇలాంటి అత్యంత అరుదైన, విలువైన వజ్రాలు జీవితంలో ఒక్కసారే వేలానికి వస్తాయని రాహుల్ కడాకియా అన్నారు. తమ ప్రపంచ సంస్థ క్రిస్టీస్ గత 259 సంవత్సరాలుగా పనిచేస్తోందని ఆయన వెల్లడించారు. ఇన్నేళ్లలో క్రిస్టీస్ ప్రపంచంలోని చాలా ప్రసిద్ధమైన, ముఖ్యమైన వజ్రాలను విక్రయించిందని ఆయన చెప్పారు.తమ వేలంలో గతంలో అమ్ముడైన గోల్కొండ వజ్రాలకు ఉదాహరణలుగా పలు డైమండ్ల పేర్లను ఆయన వివరించారు. ఆర్చ్‌డ్యూక్ జోసెఫ్ డైమండ్, ప్రిన్సీ డైమండ్, విట్టెల్స్‌బాచ్ డైమండ్ వంటి వాటిని తాము విక్రయించామని ఆయన గుర్తు చేశారు. రాజరికపు వారసత్వం, అసాధారణమైన రంగు, పరిమాణంతో 'ది గోల్కొండ బ్లూ' డైమండ్ ప్రపంచంలోనే అత్యంత అరుదైన నీలి రంగు వజ్రాలలో ఒకటని రాహుల్ కడాకియా ఒక ప్రకటనలో తెలియజేశారు.క్రిస్టీస్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. 'ది గోల్కొండ బ్లూ' డైమండ్ ఒకప్పుడు ఇండోర్ మహారాజా యశ్వంత్ రావు హోల్కర్ ఎవది. 1923లో మహారాజు తండ్రి ఈ వజ్రంతో ఒక బ్రాస్‌లెట్‌ను తయారు చేయించడానికి ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత లగ్జరీ ఆభరణాల బ్రాండ్ చౌమెట్‌కు ఆర్డర్ ఇచ్చారు. అంతకు ముందు అదే ఆభరణాల సంస్థ నుంచి "ఇండోర్ పియర్స్" అనే రెండు గోల్కొండ వజ్రాలను ఆయన కొనుగోలు చేశారు. పదేళ్ల తర్వాత మహారాజు ప్రసిద్ధ ఫ్రెంచ్ లగ్జరీ ఆభరణాల కంపెనీ మౌబౌసిన్‌కు మరొక ఆర్డర్ ఇచ్చారు. ఈ కంపెనీ 'ది గోల్కొండ బ్లూ' డైమండ్‌ను తిరిగి రూపొందించి ఇండోర్ పియర్ వజ్రాలతో కలిపి ఒక హారంలో చేర్చింది.న్యూయార్క్‌కు చెందిన ప్రసిద్ధ ఆభరణాల వ్యాపారి హ్యారీ విన్‌స్టన్ 1947లో 'ది గోల్కొండ బ్లూ' డైమండ్‌ను కొన్నారు. ఆయన ఈ నీలి వజ్రాన్ని అదే పరిమాణంలో ఉన్న మరో తెల్ల వజ్రంతో కలిపి ఒక బ్రూచ్‌ను తయారు చేశారు. ఆ తర్వాత ఆ బ్రూచ్ బరోడా మహారాజుకు చేరింది. కొంతకాలం తర్వాత ఆ బ్రూచ్‌ను ఆ రాజకుటుంబం ఒక ప్రైవేట్ వ్యక్తికి విక్రయించింది. ఇప్పుడు అదే వజ్రం జెనీవాలోని ఫోర్ సీజన్స్ హోటల్ డెస్ బెర్గ్స్‌లో వేలానికి ఉండనుంది.

## మణుగూరు ఏరియా లో పర్యటించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ ఆర్. కిరణ్ రాజుకుమార్



మణుగూరు మే 08: సింగరేణి కాలరీస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ ఆర్. కిరణ్ రాజుకుమార్ బుధవారం నాడు తమ అధికారిక పర్యటనలో భాగంగా మణుగూరు ఏరియాలో సంబంధిత సింగరేణి అధికారులతో పర్యటించడం జరిగింది. మణుగూరు ఏరియా కు చీఫ్ మెడికల్ అధికారి గా భాధ్యతలు స్వీకరించిన మొదటి సారిగా మణుగూరు విచ్చేసిన సంధర్భాన్ని పురస్కరించుకొని చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ ఆర్. కిరణ్ రాజుకుమార్ ని జనరల్ మేనేజర్ ఛాంబర్ లో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ చేతుల మీదుగా అభినందన పూర్వక ఆత్మీయ సత్కారం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో... ఎస్ఓ టు జిఎం శ్రీ డి శ్యామ్ సుందర్,ఏజిఎం(సివిల్) శ్రీ డి. వెంకటేశ్వర్లు, డివై.సిఎంఓ శ్రీమతి సిహెచ్. మేరీ కుమారి, డిజిఎం(పర్సనల్) శ్రీ ఎస్ రమేశ్ , డాక్టర్ శ్రీ శేషగిరి, పర్యావరణ అధికారి శ్రీ జే శ్రీనివాస్, ఎస్ఈ శ్రీ శ్రీనివాస్, డివై.పిఎం శ్రీ పిబి అవినాష్, డివై.ఎఫ్ఎం శ్రీ పి. రమేశ్, ఎస్టేట్స్ అధికారి శ్రీ జి. బాబుల్ రాజు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాక్‌తో సరిహద్దుల వద్ద గట్టి నిఘా

**రాజస్థాన్ సరిహద్దు మూసివేత**
**వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక**

న్యూఢిల్లీ, మే8 : ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పూర్, బికనేర్, కిషన్‌ఘర్ విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పుర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటలపాటు- స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి.
ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

## ఉచిత అన్న ప్రసాద వితరణ

### ఘనంగా లయన్ చింతల లావణ్య, కిషన్ పటేల్ పెళ్లిరోజు వేడుకలు

కరీంనగర్ మే 08లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్ చింతల కిషన్ పటేల్ జెడ్సి లయన్ లేడీ చింతల లావణ్య లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ పెళ్లిరోజు సందర్భంగా, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం నందు అల్పార వితరణ , ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం కారా?నగడ్డ కరీంనగర్ నందు పండ్లు బ్రెడ్ వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమ%శీ%లో లయన్ చింతల కిషన్ పటేల్ జెడ్ సి . లయన్ లేడీ చింతల లావణ్య, లయన్ పురుమళ్ళ శ్రీనివాస్ చార్టర్ ప్రెసిడెంట్‌లయన్ కామ్ రెడ్డి నరసింహారెడ్డి అధ్యక్షులు లయన్ భట్టు రాజేందర్ కార్యదర్శి లయన్ జగన్మోహన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.



# పాకిస్తాన్ కు భారత్ రిటర్న్ గిఫ్ట్..




పహల్గాం దాడి తర్వాత భారత్ ప్రతీకార చర్యకు పూనుకుంటుంది. ఈ దాడిలో అమాయకమైన భారత పౌరులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను అంతం చేసేలా చర్యలు తీసుకుంటామని ఇప్పటికే భారత్ గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. అయితే ఎప్పుడెప్పుడు అని ఎదురుచూస్తున్న భారత్కు ఈ అర్ధరాత్రి యుద్ధం ప్రారంభించింది. విఆపరేషన్ సింధూర్' పేరుతో ప్రారంభించిన ఈ యుద్ధం లో భాగంగా ఉగ్రవాద శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. దీంతో చాలామంది ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే కవ్వింపు చర్యల్లో భాగంగా పాకిస్తాన్ సరిహద్దుల్లో కాల్పులకు తెగబడింది దాదాపు 12 రోజుల పాటు సంయమనం పాటించిన భారత్... ఆపరేషన్ సింధూర్ పేరిట పాక్ వెన్నులో వణుకు పుట్టించిందా. అర్ధరాత్రి 1.44 గంటలకు పాక్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత్ ఆర్మీ. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ చేపట్టిన ఈ వైమానిక దాడులతో దాయాది దేశం ఉక్కిరిబిక్కిరవుతోంది. అయితే ఈ స్ట్రైక్స్ కేవలం టీజర్ మాత్రమేనని.. ఇది 'ఆపరేషన్ సింధూర్' మొదటి దశ మాత్రమేనా.! త్వరలో మరిన్ని దాడులు ఉండొచ్చంటూ సైన్యం నుంచి సంకేతాలు అందుతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక పాక్ టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్‌ల ధ్వంసంతో దేశమంతా సంబరాలు జరుపుకుంటున్నారు ప్రజలు. అటు పాకిస్తాన్, పీఓకేలోని టెర్రరిస్టుల స్థావరాలే లక్ష్యంగా చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'పై మిత్ర దేశాలకు భారత్ సమాచారం అందించింది. దాడుల అనంతరం అమెరికా, యూకే, రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ సహా.. పలు దేశాల ప్రతినిధులకు, సీనియర్ అధికారులతో మాట్లాడారు ఉన్నతాధికారులు. టెర్రర్ క్యాంప్‌లపై దాడికి కారణాల్ని వివరించారు. టెర్రరిజాన్ని అంతమొందించాలనే ఈ స్ట్రైక్స్ చేసినట్టు వివరించారు. ప్రక్ ప్రజలకు ఎలాంటి హాని జరగలేదని చెప్పారు. జమ్ము కాశ్మీర్లోని పహాల్గంలో ఏప్రిల్ 22వ తేదీన ఉగ్రవాదులు ఆకస్మికంగా ఈ ప్రాంతానికి వచ్చి భారత పౌరులను నిర్దాక్షిణ్యంగా కాల్చివేశారు. అయితే ఇందులో మహిళలు విడిచిపెట్టి వారి భర్తలను కళ్లెదుటే కాల్చివేయడం కాల్చివేసింది. అంతేకాకుండా హిందువులు ఎవరు అని అడిగి మరీ చెప్పడం భారత్ ను దెబ్బ కొట్టడమే లక్ష్యమని అంటున్నారు. ఈ దాడి కేవలం కొందరిపై మాత్రమే కాదని యావత్ దేశంపై అని ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఇందులో భాగంగా అవసరమైతే యుద్ధం కూడా చేయాల్సి వస్తుందని ఇదివరకే చెప్పారు. అయితే తాజాగా ప్రారంభించిన యుద్ధానికి 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టారు. సింధూర్ అంటే కేవలం నామమాత్రమైన పేరు మాత్రమే కాదని, మహిళలు భర్తలకు ప్రతిరూపంగా నుదుటన కుంకుమను ధరిస్తారు. కానీ పహల్గాం లో మహిళలను విడిచిపెట్టి వారి భర్తలను చంపి వారి నుదుటన ఉన్న కుంకుమను చెరిపివేశారు. ఈ కుంకుమ మరోసారి చెరిగిపోకుండా ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యమని? అందుకే ఈ ఆపరేషన్కు.. 'ఆపరేషన్ సింధూర్' అని పేరు పెట్టినట్లు చెబుతున్నారు. ఉగ్రవాదులను అంత చేసి మహిళల గౌరవాన్ని నిలబెడతామని ఈ సందర్భంగా ఈ ఆపరేషన్కు ఈ పేరు పెట్టినట్లు చెబుతున్నారు. యితే భారత్, పాకిస్తాన్ మధ్య ప్రధానంగా ఉన్న నది సింధూ నది. ఈ నది నీళ్లను ఆపివేయడంతో అసలైన యుద్ధం మొదలైందని.. అందుకే దీనికి ఆపరేషన్ సింధూర్ అని పేరు పెట్టినట్లు మరి కొందరు అంటున్నారు. కానీ ముఖ్యంగా మహిళల కోసమే ఈ పేరును నిర్ణయించినట్లు మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనా 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రారంభమైన ఈ యుద్ధంలో భారత్ పై చేయి సాధిస్తుందని నమ్మ పలుకుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఉగ్రవాదులపై మిస్సైల్స్ దాడి చేసిన వీడియోలు బయటకు వచ్చాయి. ఉగ్రవాదుల జాడ తెలుసుకున్న ఆర్మీ ఆ శిబిరాలను కుప్ప కూల్చేందుకు తీవ్రంగా కసరత్తు చేస్తున్నాయి. అయితే ఈ సమయంలో పాక్ చేస్తున్న కాల్పులను కూడా తిట్టుకొట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తంగా 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం కావాలని యావత్ భారతదేశం కోరుకుంటుంది. ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారతదేశం పాకిస్తాన్‌లోని అనేక ప్రదేశాలపై దాడి చేసింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, ప్రజలకు ఇది జరగబోతుందని ముందే తెలుసునని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "ఓవల్ కార్యాలయంలోకి వెళ్తున్నప్పుడే మాకు ఈ విషయం తెలిసింది. గతంలో జరిగిన కొన్ని సంఘటనల ఆధారంగా ప్రజలకు ఏదో జరగబోతుందని తెలుసునని నేను అనుకుంటున్నాను. వారు చాలా కాలంగా పోరాడుతున్నారు. మీరు దీని గురించి ఆలోచిస్తే, వారు అనేక దశాబ్దాలు, శతాబ్దాలుగా పోరాడుతున్నారు. ఇది చాలా త్వరలోనే ముగుస్తుందని నేను ఆశిస్తున్నాను.""మాకు ఎటువంటి అంచనా లేదు' ఇంతలో, భారత సైన్యం యొక్క 'ఆపరేషన్ సిందూర్' గురించి జూ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాట్లాడుతూ, "దీని గురించి మాకు తెలుసు. అయితే, ప్రస్తుతానికి మాకు ఎటువంటి అంచనా లేదు. మారుతున్న పరిస్థితి పర్యవేక్షిస్తున్నాము." అని అన్నారు. భారత సైన్యం చర్యపై రక్షణ మంత్రిత్వ శాఖ మాట్లాడుతూ, "ఒక నేపాలీతో సహా 26 మంది మరణానికి ప్రతీకారంగా, భారతదేశం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది, ఇది అనాగరికమైన పహల్గామ్ ఉగ్రవాద దాడికి కచ్చితమైన సంయమనంతో కూడిన ప్రతిస్పందన. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై లక్ష్యంగా దాడులు జరిగాయి, సరిహద్దు ఉగ్రవాద ప్రణాళిక మూలాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ముఖ్యంగా, పాకిస్తాన్ సైనిక స్థావరం ఏదీ దెబ్బతినలేదు, ఇది భారతదేశం సంయమనంతో చేసిన దాడి.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు..



కమాన్ పూర్‌మే 8: రామగిరి మండలపు కాంగ్రెస్ నాయకులు గురువారం జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. రామగిరి మండలములోని పన్నూర్ గ్రామానికి చెందిన ఏడుమేకల లత-సదయ్య యాదవ్ కూతురు ఝాన్సి-అనిల్ యాదవ్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే నూతన వధూవరులను మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్ తదితరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి కొమురయ్య పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, నాగేపెల్లి తాజా మాజీ, ఎంపీటీసీ తాజా మాజీ తీగల సమ్మయ్య, శ్రీనివాస్ యాదవ్,గొర్రె కొమురయ్య సిద్ధం మురళి కృష్ణ శ్రీధర్ వీణ తదితరులు పాల్గొన్నారులి

## ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



రామడుగు:రామడుగు మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షులు అనుపురం పరుశురామ్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రం హై స్కూల్ మైదానంలో చిన్నారులతో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చొప్పదండి అనిల్ కుమార్ నేరెళ్ల మల్లేశం మల్యాల అక్షయ్ కుమార్ ఎడవల్లి సాగర్ వాలీబాల్ కోచ్ ఆశాలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 నుంచి విమాన సేవలు



విశాఖపట్టణం, మే 8,: ఏపీకి రాజధానిగా అమరావతి ఉంది. అమరావతి పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభమయ్యాయి. మరో మూడేళ్లలో ప్రజా రాజధాని అందుబాటులోకి తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. మరోవైపు విశాఖ నగరాన్ని ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలని భావిస్తోంది. అందులో భాగంగా దిగ్గజ పారిశ్రామిక సంస్థలు విశాఖలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ సంస్థలు పెద్ద ఎత్తున కార్యకలాపాలు ప్రారంభిస్తున్నాయి. ఈ తరుణంలో విజయవాడ నుంచి విశాఖకు రాకపోకలు ఎక్కువగా సాగుతున్నాయి. రోడ్డు మార్గంలో వెళ్లాలంటే సమయం పడుతుంది. రైలు మార్గంలో కూడా జాప్యం జరుగుతోంది. మరోవైపు విజయవాడ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత కొద్దిరోజులుగా దీనిపై విమర్శలు వస్తుండడంతో కేంద్ర పౌర విమానయాన శాఖ దృష్టి పెట్టింది. రెండు నగరాలను కలుపుతూ విమాన సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాలంటే.. చెన్నై నుంచి వచ్చే ఒకే విమానం అందుబాటులో ఉంది. అందుకే దానికి విపరీతమైన రద్దీ ఉంటుంది. దీంతో చాలామంది హైదరాబాద్ కు వెళ్లి.. అక్కడి నుంచి విశాఖకు చేరుకుంటున్నారు. మొన్న ఆ మధ్యన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమాన సర్వీసులపై ఆవేదన వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు సైతం దీనిపై ఆవేదన వ్యక్తం చేశారు. పౌర విమానయాన సర్వీసులపై విమర్శలు రావడంతో సంబంధిత శాఖ దృష్టి పెట్టింది. విజయవాడ నుంచి విశాఖకు నేరుగా విమాన సర్వీసులను అందుబాటులోకి తెచ్చేందుకు నిర్ణయించింది. ఈ నిర్ణయం పై విమాన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్త విమాన సర్వీసులపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకీలక ప్రకటన చేశారు. జూన్ 1 నుంచి కొత్త విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇండిగో సంస్థ ఆధ్వర్యంలో నడిచే ఈ విమానం ఉదయం ఏడు గంటల 15 నిమిషాలకు విజయవాడలో బయలుదేరుతుంది. ఎనిమిది గంటల 25 నిమిషాలకు విశాఖ చేరుకుంటుంది. తిరిగి ఉదయం 8 గంటల 45 నిమిషాలకు విశాఖ నుంచి బయలుదేరుతుంది. 9 గంటల 45 నిమిషాలకు విజయవాడ చేరుకుంటుంది. ఈ నూతన విమాన సర్వీసు తో విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులకు కొంతవరకు రవాణా భారం తగ్గనుంది. ఇప్పటివరకు చెన్నై నుంచి విశాఖ వెళ్లే విమాన సర్వీస్ మాత్రమే అందుబాటులో ఉండేది. చెన్నై నుంచి ఉదయం ఎనిమిది గంటల ఐదు నిమిషాలకు విజయవాడ వచ్చే ఈ విమానం.. 8 గంటల 45 నిమిషాలకు విశాఖ బయలుదేరేది. కానీ చెన్నై నుంచి విమానంలో రద్దీ ఎక్కువగా ఉండేది. దీంతో ఎక్కువమంది హైదరాబాద్ మీదుగా విశాఖకు చేరుకునేవారు. ఇప్పుడు ఈ ఇబ్బందులు తొలగనున్నాయి. విజయవాడ నుంచి ఉదయం విశాఖ కు వెళ్లి.. పనులు చూసుకుని రాత్రికి అందుబాటులో ఉండే విమానాల్లో తిరిగి విజయవాడకు చేరుకోవచ్చని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పౌర విమానయాన శాఖ నిర్ణయం పై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ లో ఒక పోస్ట్ పెట్టారు.

# బీజేపీ, జనసేనలతో కూటమా...

విజయవాడ, మే 8,: జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు బీజేపీ కేంద్ర నాయకత్వం పెద్ద బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. జనసేనలో ఉన్నప్పటికీ బీజేపీ పెద్దలు పవన్ పై ఎన్నో ఆశలు పెంచుకున్నారు. ముఖ్యంగా దక్షిణాదిన పవన్ కల్యాణ్ ను వచ్చే ఎన్నికల నాటికి ఉపయోగించుకోవాలని కేంద్ర నాయకత్వం భావిస్తుంది. దక్షిణాదిన బీజేపీకి సరైన ఇమేజ్ ఉన్న నేతలు లేరు. కర్ణాటకలో యడ్యూరప్ప మొన్నటి వరకూ ఉన్నా ఆయన రాజకీయాల నుంచి విశ్రాంతి తీసుకున్నారు. ఇక కర్ణాటకలో బీజేపీకి సరైన నేత లేరు. తమిళనాడు లోనూ బీజేపీని గెలిపించగల లీడర్ అంటూ కరువయ్యారు. కేరళ రాష్ట్రంలోనూ అదే పరిస్థితి. తెలంగాణలో నేతలు బలంగా ఉన్నప్పటికీ ఇమేజ్ ఉన్న నాయకుడు లేరు. ఆంధ్రప్రదేశ్ లోనూ సరైన నాయకత్వం లేదు. క్రౌడ్ పుల్లర్ లీడర్... అయితే దక్షిణాది రాష్ట్రంలో క్రౌడ్ పుల్లర్ గా ఒక నేత కావాలని బీజేపీ భావిస్తుంది. అందుకు పవన్ కల్యాణ్ ను ఎంచుకుంది. దక్షిణాదిన పవన్ చరిష్మాను ఉపయోగించుకోవాలని బీజేపీ బలంగా భావిస్తుంది. జనసేనలో ఉన్నప్పటికీ పవన్ కల్యాణ్ బీజేపీ కేంద్ర నాయకత్వం మాట జవదాటరు. వారిని కాదని పవన్ కల్యాణ్ ముందుకు అడుగు కూడా వేయరు. పవన్ కల్యాణ్ కు కూడా బీజేపీ కేంద్ర నాయకత్వం అంతే ప్రాధాన్యత ఇస్తుంది. ఢిల్లీకి తరచూ వెళ్లకపోయినప్పటికీ మోదీ, అమిత్ షాలు ఆయనతో టచ్ లో ఉంటారు. పవన్ కల్యాణ్ కూడా సనాతన ధర్మం నినాదం ఎత్తుకోవడం వెనక బీజేపీ డైరెక్షన్ ఉందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. హిందూధర్మాన్ని ఆయన భుజానకెత్తుకున్నారు.. ఇక మోదీ ఇక్కడకు వచ్చినా, పవన్ కల్యాణ్ మోదీ సభకు వెళ్లినా పవన్ కల్యాణ్ ను ప్రత్యేకంగా పలకరిస్తారు. ఆయనకు ప్రత్యేకించి గౌరవం ఇవ్వడం వెనక కూడా ఇదే అంటున్నారు. తాజాగా అమరావతి రాజధాని పనుల పునర్నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా జరిగిన సభలోనూ పవన్ కల్యాణ్ ను మోదీ ప్రశంసలతో ముంచెత్తారు. అంతేకాదు పవన్ కల్యాణ్ పై ప్రత్యేకంగా ఆప్యాయతను ప్రదర్శించారు. చాక్లెట్ ఇచ్చారని కొందరు విమర్శలు చేస్తున్నప్పటికీ పవన్ కల్యాణ్ ను సోదరుడుగా సంభోదిస్తూ మోదీ చేసిన ప్రసంగంతోనే ఆయనకు ఇచ్చిన విలువ అర్థమవుతుంది. మోదీ పవన్ కల్యాణ్ ను యువనేతగా అభివర్ణిస్తూ జనసేన క్యాడర్ కు మంచి కిక్కు అందించారు. వచ్చే ఏడాది తమిళనాడు ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో అన్నాడీఎంకేతో బీజేపీ పొత్తు పెట్టుకుంది. అక్కడ పళనిస్వామిని ముఖ్యమంత్రిగా ప్రకటించింది. అయితే అక్కడ బీజేపీ అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు పవన్ కల్యాణ్ ను ఉపయోగించుకోనుంది. పవన్ కల్యాణ్ కు కీలక బాధ్యతలను అప్పగించే యోచనలో కేంద్ర నాయకత్వం ఉంది. రానున్న తమిళనాడుతో పాటు భవిష్యత్ లో కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లోనూ పవన్ సేవలను ఉపయోగించుకోవాలని డిసైడ్ అయినట్లు సమాచారం. మొత్తం మీద బీజేపీ పవన్ కల్యాణ్ కు ఇస్తున్న ప్రయారిటీ చూసి కూటమిలోని కొందరు నేతలకు కన్ను కుడుతున్నా ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు.

# తల్లీతండ్రులను కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండ

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి ప్రతినిధి: తల్లీ తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రినీ కోల్పోయిన పిల్లలు, వారి సంరక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పిల్లలు చదువుల్లో ముందుండా లని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరి స్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్ల లందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్, కనకరాజు, రజిత, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్సి సింగ్
### శాతవాహన యూనివర్సిటీ
### వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్



గోదావరిఖని:స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో సుమారు 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో తో నిర్మించే నూతన భవన నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో విద్యార్థులకు అవసరమయ్యే వివిధ రకాల మౌలిక సదుపాయాలను సమకూరుస్తున్నామని అదేవిధంగా పారిశ్రామిక ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికై భవిష్యత్తులో మరిన్ని చర్యలు చేపడతామని తెలిపారు ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ అకాడమిక్ బ్లాక్ నిర్మాణంతోపాటు ఎంబీఏ బ్లాక్ అప్రోచ్ రోడ్ ను కూడా నిర్మిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఏర్పాటుచేసిన చేసిన డిజిటల్ క్లాస్ రూమ్ ని వైస్ ఛాన్సర్ ప్రారంభిం చారు ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ రిజిస్టర్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్ ఓ ఎస్ డి టు విసి డాక్టర్ హరికాంత్ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ శాతవాహన యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ డాక్టర్ మనోహర్ ఇంజినీర్ ప్రకాష్ రావు సంతోష్ కుమార్ శ్రీకాంత్ మరియు యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్ అధ్యాపకులు డాక్టర్ రమేష్ రెడ్డి డాక్టర్ రవి డాక్టర్ ప్రసాద్ అజయ్ కుమార్ మరియు కళాశాల బోధ నేత సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# సినిమా

## రాజమౌళి సినిమా తర్వాత?



ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో నటిస్తున్నారు అగ్ర హీరో మహేష్‌బాబు. రెండు షెడ్యూల్స్ పూర్తి చేసిన చిత్రబృందం ఇటీవలే కొంచెం బ్రేక్ తీసుకుంది. జూన్‌లో మరో షెడ్యూల్‌ను మొదలుపెడతారని సమాచారం. ఇదిలావుండగా రాజమౌళి సినిమా అనంతరం మహేష్‌బాబు ప్రాజెక్ట్ ఏమిటి? ఏ దర్శకుడికి ఛాన్స్ ఇవ్వబోతున్నారు? అనే విషయాలు ఆసక్తికరంగా మారాయి. తాజా సమాచారం ప్రకారం 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మహేష్‌బాబు సినిమా చేస్తారని సమాచారం. మహేష్‌బాబు 'వన్' సినిమాకు బుచ్చిబాబు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అప్పటి నుంచే ఇద్దరికి సాన్నిహిత్యం ఉంది. 'ఉప్పెన' రిలీజ్ తర్వాత బుచ్చిబాబు వర్క్‌ని బాగా నచ్చడంతో 'మంచి కథ సిద్ధం చేసుకో. సినిమా చేద్దాం' అని మాటిచ్చారట మహేష్‌బాబు. ప్రస్తుతం రామ్‌చరణ్‌తో 'పెద్ది' చిత్రాన్ని చేస్తున్నాడు బుచ్చిబాబు. ఇది పూర్తయిన వెంటనే మహేష్‌బాబుతో సినిమా చేసే అవకాశం ఉందంటున్నారు. రాజమౌళి-మహేష్‌బాబు సినిమా పూర్తవడానికి ఏడాదికిపైగా సమయం పడుతుందని, ఆలోగా బుచ్చిబాబు స్క్రిప్ట్‌తో సిద్ధంగా ఉంటారనిఫిల్మ్‌నగర్ టాక్. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రం వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

## యథార్థ సంఘటనలతో '23'



"మల్లేశం' చిత్రంతో నా కెరీర్‌కు కొత్త ఊపిరినిచ్చారు దర్శకుడు రాజ్. ఆ కృతజ్ఞతతోనే ఈ వేడుకకు వచ్చాను. '23' చాలా గొప్ప కథ. ఇతర ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉండటం వల్ల ఈ సినిమా చేయడం కుదరలేదు. చరిత్రకు సంబంధించిన ప్రశ్నల్ని అడగడం చాలా అవసరం. అది ఈ సినిమా ద్వారా సాధ్యమైంది' అన్నారు ప్రియదర్శి. జరిగిన '23' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి ప్రియదర్శి, గీత రచయిత చంద్రబోస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ నెల 16న '23' విడుదలకానుంది. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబోస్.. సృజనా త్మకతకు పెద్దపీట వేసే దర్శకుడు రాజ్ అని కొనియాడారు. థియేటర్ లోనే చూడాల్సిన చిత్రమిదని, యథార్థ సంఘటనలస్ఫూర్తితో, సాంకేతి కంగా ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కించామని దర్శకుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## నవ్వించడమే 'సింగిల్' లక్ష్యం




'నేను ఇండస్ట్రీకొచ్చి పదహారేండ్లయింది. ప్రేక్షకులు బోర్ ఫీలవకుండా ప్రతీ కథలో వైవిధ్యాన్ని చూపించే ప్రయత్నం చేశా. భవిష్యత్తు ఫిల్మ్‌మేకింగ్‌లో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయి. అందుకు నేను సిద్ధంగా ఉన్నా' అన్నారు హీరో శ్రీవిష్ణు. ఆయన తాజా చిత్రం 'సింగిల్' ఈ నెల 9న ప్రేక్షకులకు ముందుకురానుంది. ఈ సందర్భంగా శ్రీవిష్ణు విలేకరులతో చిత్ర విశేషాలను పంచుకున్నారు. రెండున్నర గంటల పాటు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఏకైక లక్ష్యంతో తీసిన సినిమా ఇది. కథ, స్క్రీన్‌ప్లే చాలా కొత్తగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకునేలా సన్నివేశాలుంటాయి. యువతతో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కూడా బాగా కనెక్ట్ అవుతుంది. టైటిల్ 'సింగిల్' అని ఉ న్నా..ముక్కోణపు ప్రేమకథగా నడుస్తుంది. ట్లైమాక్స్ చాలా కొత్తగా అనిపిస్తుంది. నేను, ఇద్దరు నాయికలు, వెన్నెల కిషోర్..ఈ నాలుగు పాత్రలు ఆద్యంతం నవ్వుల్ని పంచుతాయి. వెన్నెల కిషోర్ క్యారెక్టర్ కథలో చాలా కీలకంగా ఉంటుంది. ఆయన ఈ ప్రాజెక్ట్‌లో జాయిన్ అయిన తర్వాత సినిమాకు కొత్త జోష్ వచ్చింది. షూటింగ్ మొత్తం హైదరాబాద్‌లోనే జరిగింది. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌ను ఇంత కొత్తగా ఎవరూ చూపించలేదనిపించింది. ఇక్కడి పాపులర్ లొకేషన్స్‌ను బాగా కవర్ చేశాం. సిటీలైఫ్‌లోని బెస్ట్ మూమెంట్స్‌ను క్యాప్చర్చ చేశాం. సినిమాల్లో నా డైలాగ్ డిక్షన్‌ని యూత్ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్లకోసమే సంభాషణల విషయంలో నేను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నా. వీలైనంత వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే నా ఉద్దేశ్యం. గత చిత్రాలతో పోల్చితే ఈ సినిమాలో నేను డిఫరెంట బాడీలాంగ్వేజ్‌తో కనిపిస్తాను. కథల విషయంలో ప్రయోగం చేసి ఫెయిల్ అయితే బాధపడకుండా దాన్నొక ఎక్స్‌పీరియన్స్‌గా తీసుకోవాలి. అంతేకాని కొత్త ప్రయత్నాల్ని మాత్రం మానుకోవద్దు. ప్రస్తుతం 'మృత్యుంజయ' అనే థ్రిల్లర్ చేస్తున్నా. ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో పాటు ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ సినిమా చేస్తున్నా.

## ముచ్చటగా మూడోసారి?



సినీరంగంలో కొన్ని కాంబినేషన్‌లకు తిరుగులేని క్రేజ్ ఉ ంటుంది. అలాంటి వాటిలో విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న ఒకటి. వీరిద్దరు కలిసి నటించిన 'గీత గోవిందం' 'డియర్ కామ్రేడ్' చిత్రాలు మంచి విజయాల్ని సాధించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సక్సెస్‌ఫుల్ జోడీ మరోమారు వెండితెరపై సందడి చేయబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' చిత్రంలో నటిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా అనంతరం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ పీరియాడిక్ చిత్రంలో నటించనున్నారు విజయ్ దేవరకొండ. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఈ చిత్రంలో కథానాయికగా రష్మిక మందన్నను ఖరారు చేసినట్లు వార్తలొస్తున్నాయి. కథానాయిక అన్వేషణలో చాలా మంది పేర్లను పరిశీలించిన చిత్రబృందం చివరకు రష్మిక మందన్న వైపు మొగ్గుచూపారని చెబుతున్నారు. ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో 'గర్ల్‌ఫ్రెండ్', హిందీలో 'తమా' చిత్రాల్లో నటిస్తున్నది.

## ప్రెగ్నెన్సీలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా.. దీపిక పదుకొణె



బాలీవుడ్ స్టార్ నటి దీపిక పదుకొణె గతేడాది పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. అయితే, తాను ప్రెగ్నెన్సీ సమయంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నట్లు దీపిక తాజాగా చెప్పుకొచ్చింది. 8, 9 నెలల్లో చాలా కష్టంగా అనిపించినట్లు తెలిపింది. ఆ సమయంలో తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తనతోనే ఉన్నట్లు చెప్పుకొచ్చింది. తన కూతురుకి దువా అనే పేరు ఎందుకు పెట్టారో కూడా వివరించింది దీపిక. బేబీకి పేరు పెట్టే విషయంలో తాము తొందరపడలేదని వివరించింది. బిడ్డ పుట్టిన రెండు నెలల తర్వాత పేరు పెట్టినట్లు చెప్పింది. 'ముందుగా బేబీ క్షేమంగా మా చేతుల్లోకి రావాలనే కోరుకున్నాం. దువా అనే పేరు కూడా అనుకోకుండా పెట్టేశాం. అరబిక్ భాషలో దువా అంటే ప్రార్థన అని అర్థం. మా ప్రార్థనలకు సమాధానమే ఈ పాప అని అర్థం వచ్చేలా ఆ పేరు పెట్టాం' అని దీపికా చెప్పుకొచ్చింది. 'రామ్ లీలా' అనే సినిమాలో తొలిసారి కలిసి నటించారు రణవీర్ సింగ్, దీపికా పదుకొణె. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా సమయంలోనే వీరు ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాల అంగీకారంతో 2018లో పెళ్లి చేసుకున్నారు. అయితే వీరిద్దరూ కలిసి రామ్ లీలా తర్వాత, బాజీరావు మస్తానీ పద్మావత్ సినిమాలో కలిసి నటించారు. ఈ సినిమాలకు కూడా సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వం వహించడం విశేషం. పెళ్లైన ఆరేళ్ల తర్వాత అంటే 2024 సెప్టెంబర్ 8 దీపిక పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాలకు బ్రేక్ తీసుకొని పూర్తి సమయం బేబీకి కేటాయిస్తోంది. అప్పుడప్పుడు పలు కార్యక్రమాల్లో దర్శనమిస్తూ సందడి చేస్తోంది.

## మిస్టిక్ థ్రిల్లర్ మొదలైంది



నాగచైతన్య నటిస్తున్న తొలి పాన్ ఇండియా సినిమా తాలూకు షూటింగ్ బుధవారం మొదలైంది. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారరు. 'ఎన్‌సీ 24' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. భారతీయ మూలాలు, ఫాంటసీ అంశాలు కలబోసిన మిస్టిక్ థ్రిల్లర్ చిత్రమిది. ట్రెజర్ హంట్ నేపథ్యంలో కథ సాగుతుందని, ఇందులో నాగచైతన్య హిస్టరీ స్టూడెంట్ పాత్రలో కనిపిస్తారని చెబుతున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ ప్రాధాన్యత ఉంటుంది. షూటింగ్ మొదలైన సందర్భంగా హీరో నాగచైతన్య తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నీల్ డి కున్హా, సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, సమర్పణ: బాపినీడు, దర్శకత్వం: కార్తీక్ దండు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem
(Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.